


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 12-11-2019 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 55 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## ఆంగ్లమాధ్యమంతోనే
# ఉన్నత భవిష్యత్తు

- ప్రపంచంతో పోటీపడే స్థాయికి ఎదగాలి
- ఇంగ్లీష్‌తో పాటు తెలుగుకూ ప్రాధాన్యం
- త్వరలో మదర్సా బోర్డు ఏర్పాటు
- మార్చి నుంచి వైయస్ఆర్ పెళ్లి కానుక
- అబుల్ కలాం జయంతి వేడుకలో సీఎం జగన్




విజయవాడ: ప్రపంచంతో పోటీ పడే స్థాయికి మన పిల్లలు ఎదగాలని, అది ఒక్క ఇంగ్లీష్ మీడియం పాఠశాలతోనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. పేదరికం నుంచి బయటపడాలి అంటే చదువు చాలా ముఖ్యమని, తమ ప్రభుత్వంలో చదువుకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని సీఎం వ్యాఖ్యానించారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. విజయవాడలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం వైఎస్ తరువాయి 2లో..




## ఆర్టీసీ సమ్మెపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: ఆర్టీసీ సమ్మెపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సోమవారం వాదనలను కొనసాగించిన హైకోర్టు.. ఆర్టీసీ సమ్మె చట్టవిరుద్ధమని చెప్పలేమని వ్యాఖ్యానించింది. ఆర్టీసీ సమ్మె చట్టవిరుద్ధమంటూ ఓ పిటిషనర్ తరఫు న్యాయవాది కృష్ణయ్య హైకోర్టులో వాదనలు వినిపించారు. ఆర్టీసీని పబ్లిక్ యూటిలిటీ సర్వీస్‌గా ప్రకటించినందున అత్యవసర సేవల (ఎస్మా) పరిధిలోకి వస్తుందని కృష్ణయ్య పేర్కొన్నారు. కాబట్టి ఆర్టీసీ సమ్మెపై ఎస్మా ప్రయోగించేలా చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. అయితే, అత్యవసర సేవలు నిలిచిపోయినప్పుడు మాత్రమే ఎస్మా ప్రయోగించడానికి వీలుంటుందని, ఆర్టీసీ సమ్మె చట్టవిరుద్ధంగా చెప్పలేమని హైకోర్టు పేర్కొంది. ప్రజాప్రయోజనాల పేరిట ఆధారాలు లేకుండా విచిత్రమైన ఇష్యూస్‌ను కోర్టు ముందుకు తీసుకొస్తే.. రిలీఫ్ ఇవ్వలేమని, ప్రజాప్రయోజనాల పేరిట సమ్మెను చట్టవిరుద్ధమని ప్రకటించలేమని హైకోర్టు స్పష్టం చేసింది. కార్మికులతో చర్చలు జరపాలని తరువాయి 2లో..

## 21న సీఎం జగన్ ముమ్మిడివరంలో పర్యటన



తూర్పుగోదావరి: గతంలో జీఎస్పీసీ గ్యాస్ అన్వేషణ కోసం13 మాసాలు సర్వే చేయడం వల్ల ముమ్మిడివరం నియోజకవర్గంలోని 16,780 మత్స్యకార కుటుంబాలకు ఉపాధి లేకుండా పోయిందని సోమవారం మంత్రి మోపిదేవి వెంకటరమణ అన్నారు. ఆయన జిల్లాలోని కాకినాడలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 21న ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముమ్మిడివరంలో పర్యటిస్తారని తెలిపారు. మట్లపాలెం, ఉప్పలంకలో మినీ ఫిషింగ్ జెట్టిల నిర్మాణానికి సీఎం జగన్ శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. సుమారు రూ.90 కోట్లు వేట నిషేధం నష్టపరిహారాన్ని మత్స్యకారులకు ఇవ్వాల్సి ఉందని వెంకటరణ తెలిపారు. ఈ విషయంలో సీఎం తరువాయి 2లో..

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

### మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అనంతపురం: ఇంఛార్జి మంత్రి హోదాలో మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం తొలిసారి జిల్లాలో పర్యటించారు. అనంతపురం జిల్లా అభివృద్ధిపై కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయటమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. సీఎం జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలను పకడ్బందీగా తరువాయి 2లో..

## అక్రమాలకు పాల్పడితే సహించం



### ఐసీడీఎస్ అధికారుల పనితీరుపై మంత్రి అసంతృప్తి
### స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత

అనంతపురం: అవినీతి, అక్రమాలకు పాల్పడే అధికారులు, కాంట్రాక్టర్లపై కఠినచర్యలు తప్పవని స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి తానేటి వనిత హెచ్చరించారు. శనివారం అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఐసీడీఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అధికారుల పనితీరుపై మంత్రి తరువాయి 2లో..

## మాతృభాషను చంపుతామంటే ప్రజా వ్యతిరేకం తప్పదు



### ఎన్నో ఉద్యమాలతో తెలుగు నిలుపుకున్నాం
### బిజెపి నేత కన్నా లక్ష్మీనారాయణ

విజయవాడ: ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు సీఎం జగన్ క్షమాపణ చెప్పాలని బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. రాజ్యాంగ పదవిలో ఉన్న వెంకయ్యపై పట్ల జగన్ వ్యాఖ్యలు దురదృష్టమన్నారు. ఉప రాష్ట్రపతిపై సీఎం వ్యాఖ్యలను ఖండిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధిలో వెంకయ్య పాత్ర మరువలేనిదని, ఆయన తరువాయి 2లో..




## జిల్లాలో 34 వేల టన్నుల
# ఇసుక అందుబాటులోకి

- నక్కపల్లి, అగనంపూడి, ముడసర్లోవ, నర్సీపట్నం
- అందుబాటులోకి చోడవరం మరియు ఆనందపురం
- నేటి నుండి ఇసుక సరఫరా
- బిల్డర్లు, కాంట్రాక్టర్లు, కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి శ్రీనివాసరావు వెల్లడి



విశాఖపట్నం: జిల్లాలో 34 వేల టన్నుల ఇసుక అందుబాటులో ఉందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు వెల్లడించారు. ముడసర్లోవలో ఉన్న ఇసుక నిల్వ పాయింట్ ను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు నక్కపల్లి, అగనంపూడి, ముడసర్లోవ, నర్సీపట్నంలలో ఇసుక నిల్వపాయింట్లలో ఉందని, మరో రెండు పాయింట్లను చోడవరం మరియు ఆనందపురంలలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు. నేటి నుండే ఇసుక సరఫరా చేయబడుతుదన్నారు. శ్రీకాకుళం జిల్లా నుండి వచ్చే ఇసుక ఒక టన్ను ఖరీదు రూ.975/-లని, తూర్పు గోదావరి జిల్లా నుండి వచ్చే ఇసుక టన్ను ఖరీదు రూ.1590/-లు ఉంటుందన్నారు. బ్లాకులో అమ్మినా, ఈ ధరల కంటే అధికంగా ఎవరైనా సరఫరా చేసినా నాకు గాని, అధికారులకు గాని చెప్పాలన్నారు. ఎలాంటి అవినీతి జరగకుండా పారదర్శకంగా జరుగుతుందన్నారు. ఈ పాయింట్ల నుండి పూర్తి స్థాయిలో ఇసుక సరఫరా చేయబడుతుందని ఆయన పేర్కొన్నారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లు, భవన నిర్మాణ కార్మికులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, గత రెండు, మూడు నెలల్లో కలిగిన ఇబ్బందులను అధిగమించి నిర్మాణాలను వేగవంతం చేసుకోవచ్చన్నారు. ఇందుకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉప కలెక్టర్లు రంగయ్య, శ్రీనివాసమూర్తి లను నియమించినట్లు చెప్పారు. రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లాలో ఎక్కువగా నిర్మాణాలు జరుగుతాయని, విశాఖపట్నంలో ఇసుక లేకపోవడం వలన ప్రక్క జిల్లాల నుండి తీసుకు రావడం జరుగుతుందని, ప్రక్క జిల్లాల్లో నదుల్లో వరదలు రావడం వలన గత రెండు మూడు నెలలు ఇబ్బంది అయిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్-2 ఎం.వి. సూర్యకళ, ఆర్డిఓ పెంచల కిషోర్, ఉప కలెక్టర్లు రంగయ్య, శ్రీనివాసమూర్తి, గనుల శాఖ ఇన్ చార్జ్ ఉప సంచాలకులు జివివి సత్యనారాయణ చౌదరి, సహాయ సంచాలకులు తమ్మినాయుడు, విశాఖపట్నం రూరల్ తహసిల్దార్ నరసింహ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో పనిచేస్తున్న

## ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి : మంత్రి మోపిదేవి వెంకటరమణరావు



పెద్దాపురం : రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, మార్కెటింగ్ శాఖా మంత్రి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. కార్తీక మాసం రెండవ సోమవారం నాడు పంచారామ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ చాళుక్య కుమారా రామ భీమేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా పరిపాలించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు .పంచారామ క్షేత్రం అయిన కుమారా రామ భీమేశ్వర స్వామిని సోమవారం దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తూర్పుగోదావరి జిల్లాకు ఇంఛార్జి మంత్రిగా మొట్టమొదటి సారిగా స్వామి వారి ఆశీస్సులు తీసుకోవడానికి దేవాలయానికి రావడం జరిగిందని అన్నారు.

అనంతరం పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ రాష్ట్రంలో రెండు నెలల నుండి అన్ని నదులకు వరదలు వచ్చి ఇసుక తాత్కాలిక కొరత ఏర్పడిందని, కొన్ని రోజుల్లో ఈ కొరత పూర్తిస్థాయిలో తొలగిపోతుందని పుష్కలంగా ఇసుక లభ్యమవుతుందని తెలిపారు.గత ప్రభుత్వాల్లో వర్షాలు లేని సమయంలో ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి వచ్చిన తర్వాత పుష్కలంగా వర్షాలు పడి సాగునీరు లభించిందని అదేరీతిలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టిన నాటి నుండి రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు పడి నదులు జలకళను సంతరించుకున్నాయని అన్నారు. ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ గేట్లను రెండు మాసాల్లో 7 పర్యాయాలు ఎత్తడం జరిగిందని అన్నారు. ల్రజలకు సౌలభ్యమైన పరిపాలన అందించడానికి సామాన్యునికి తక్కువ ధరకు ప్రభుత్వమే ఇసుక సరఫరా చేయడానికి చర్యలు తీసుకున్న దనిదని అన్నారు.గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను గుర్తించి వాటన్నిటిని ప్రక్షాళన చేసే దిశగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగం కల్పించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగు లక్షల ఉద్యోగాలను ఇప్పటికే నియమించడం జరిగిందని, అలాగే ఒప్పంద ఉద్యోగులకు కూడా ఈ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ముందు సామర్లకోట పిఏసిఎస్ అధ్యక్షుడు దవులూరి దొరబాబు, జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్,దేవస్థానం ఈవో పులి నారాయణమూర్తి,ఉత్సవ కమిటీ చైర్మన్ మట్లపల్లి రమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు మంగళ వాయిద్యాలత,వేద పండితులతో,పూర్ణకుంభంతో మంత్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి కుమారారామ భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తదుపరి దేవస్థానం వేద పండితులచే ఆశీర్వచనం గావించారు. స్వామి, అమ్మవారి చిత్రపటాన్ని ప్రసాదాన్ని దేవస్థానం జిల్లా ఏసీ ప్రసాద్,దవులూరి దొరబాబు మంత్రికి అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఆర్డీవో చిన్ని కృష్ణ, ఫిషరీస్ ఏడి కోటేశ్వరరావు,డిడి వెంకటేశ్వర రావు,పశుసంవర్ధక శాఖ డిడి శంకర్రావు,మార్కెటింగ్ ఎడి కిషోర్,మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, తహసిల్దార్ జితేంద్ర, మరిడమ్మ దేవస్థానం ఏసి విజయలక్ష్మి, అన్నవరం దేవస్థానం ఘనాపాటి శ్రీపాద రాజశేఖర శర్మ, అభిషేక పండితులు వేమూరి సోమేశ్వర శర్మ, ఆలయ పండితుల కొత్తేండి జోగరావు,సన్ని రాజు సుబ్బన్న, వెంకన్న,చెరుకూరి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



**ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో ఎస్.మల్లిబాబు తెలిపారు. వీటిలో డి.ఫామ్ పట్టా ఇప్పించమని ఒకటి, ఆన్‌లైన్‌లో భూమి వివరాలు సరిచేయమని ఒకటి, ఇళ్ల పట్టాలు ఇప్పించమని మూడు అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తెలిపారు.**

## అబుల్ కలాం ఆజాదుకు ఘన నివాళి

యానాం : భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, స్వాతంత్ర్య సమర యోధుడు అబుల్ కలాం ఆజాద్ జయ అతి యానాంలో ఘనంగా జరిగింది. స్థానిక సమాచార శాఖ అధ్వర్యంలో ఫెర్రీరో లో నిర్వహించిన కార్యక్రమంలో అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ గౌరీసరోజ, విద్యాశాఖాధికారి కాలే సాయినాథ్ పూలమాలలు వేసి నివా ళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ ఎఈ మేడిశెట్టి రామలింగేశ్వరరావు, పువ్వల నాగేశ్వర రావు, బోక్క సుబ్బరావు, సమాచాశాఖాధికారి కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు సత్వర పరిష్కారం

### ఎంపిడిఒ యాదగిరీశ్వరరావు

నాతవరం : స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారం చూపుతామని నాతవరం ఎంపిడిఒ ఎల్.యాదగిరీశ్వరరావు అన్నారు. నాతవరం మండల ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో పలువురు తమ సమస్యలపై వినతులు స్వీకరించారు. నాతవరం గ్రామానికి చెందిన మువ్వల రమణమ్మ తన భర్త గతేడాదిలో చనిపోయినందున తనకు రావలసిన వైయస్సార్ భీమా పథకం అందకపోవడంతో ఫిర్యాదు చేశారు. అలాగే గుమ్ముడుగొండ గ్రామానికి చెందిన లోవ అనే వ్యక్తి తన నివాస స్థలం మీదుగా విద్యుత్ వైర్లు వేలాడుతున్నాయని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ ఈ సమస్యలపై సత్వరమే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కె.రామజగన్నాధరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మల్లీశ్వరి, ఏపిఎం మంగ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పల అన్నసమారాధనలో పాల్గొన్న కె.కె.రాజు



విశాఖసిటీ : యెరిమేలి అయ్యప్ప అన్న సమారాధన సేవా ట్రస్టు వారి ఆధ్వర్యంలో యన్. హెచ్-5, ఆంధ్రజ్యోతి కార్యాలయం పక్కన జరుగుతున్న అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద కార్యక్రమంలో సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు పాల్గొని స్వాములకు ఆయన వడ్డించారు. కార్యక్రమంలో కటుమూరి సతీష్, ఆళ్ల శివ గణేష్, అంబటి శైలేష్, నీలి రవి తదితరులు పాల్గొన్నారు.

## హిమజ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



కంచరపాలెం : జీవీఎంసీ 39 వ వార్డు పరిది మాధవ ధార వద్ద నున్న హిమజ్యోతి ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు సోమ వారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు చిన్నారులకు వివిద ఆటల పోటీలతో పాటుగా వ్యాచ రచన పోటీలు నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన ప్రభుత్వ హార్ట్ కళాశాల విశ్రాంత ఉపాధ్యాయుడు ఎన్ .శ్రీనివాసులు పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అంద జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ విద్యతోనే సమాజంలో తగిన గుర్తింపు లబిస్తుందన్నారు. చిన్నారులు విద్యలో రాణించే విధంగా తల్లి దండ్రులు చిన్నారులకు పూర్తి సహకారం అందించాలని కోరారు. కార్యక్రమాన్ని హిమజ్యోతి ట్రస్ట్ ఫౌండర్ హిమశ్రీ పర్యవేక్షించారు . కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

# పేదరికం నుండి బయటపడాలంటే.... చదువు ఒక్కటే మార్గం



విశాఖపట్నం : పేదరికం నుండి బయటపడాలంటే.... చదువు ఒక్కటే మార్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమగ్ర విద్యాభివృద్ధికి మరియు బడుగు బలహీన, పేద వర్గాల పిల్లలు ప్రతి ఒక్కరూ పాఠశాలలకు వెళ్లే విధంగా మరియు ప్రపంచవ్యాప్త పోటీని ఎదుర్కొని అభివృద్ధి చెందేందుకు గాను ఏపీ సీఎంవైయస్ జగన్మోహన్ రెడ్డి ఇంగ్లీష్ మీడియంని ప్రవేశ పెట్టినందుకు కృతజ్ఞతాభినందనలు తెలుపుతున్నాము.. అదేవిధంగా భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారి అమ్మఒడి పథకం ద్వారా బడుగు బలహీన, పేద వర్గాల ప్రజలకు అండగా నిలిచినందుకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాము గుణాత్మక విద్యకు 'మార్గదర్శి' మౌలానా అబుల్ కలాం ఆజాద్.. నవంబరు 11 జాతీయ విద్యా దినోత్సవం మహానేత వైఎస్ఆర్ మౌలానా జయంతిని మైనార్టీల వెల్ఫేర్ దినోత్సవంగా జరిపించారు విలువైన విద్యకు విశిష్టమైన సేవలను అందించి.. దేశంలో విద్యాభివృద్ధికి బాటలు వేసిన స్వాతంత్ర్య భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినమైన నవంబరు 11ను జాతీయ విద్యాదినంగా జరుపుకుంటున్నాం.. మౌలానా ఆజాద్.. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో కీలకపాత్ర పోషించారు. గాంధీజీ ప్రారంభించిన సహాయ నిరాకరణఉద్యమాన్ని సమర్థించి , ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలు శిక్ష అనుభవించాడు. సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు స్వాతంత్ర్యం అనంతరం ఏర్పడిన మొదటి ప్రభుత్వంలో సుదీర్ఘంగా 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసి దేశంలో విద్యా సంస్కరణలకు విశిష్టమైన కృషిచేశారు. దేశంలో సమగ్ర విద్యా విధాన రూపకల్పనకు పునాదులు వేశారు . విద్యా భివృద్ధికి బీజం.. బ్రిటిష్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, సంగీతం, సాహిత్యా ల వికాసానికి చేయూతనిచ్చారు. ఇక దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత.. 1948లో ప్రాథమిక, ఉన్నత విద్యకు, 1952లో సెకండరీ విద్యకు ప్రత్యేక కమిషన్లు ఏర్పాటు చేశారు. ఆయన విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన తొలి ఐదేళ్ల కాలంలోనే UGC, ICCR, AICTU, CINR వంటి ప్రతిష్టాత్మక సంస్థలతోపాటు ఖరగ్ పూర్ లో సాంకేతిక విద్యాసంస్థను ఏర్పాటు చేశారు. ఈ రోజు జగదాంబ జంక్షన్, సెయింట్ ఆంటోనీ జయం లో జరిగిన కార్యక్రమంలో

వైయస్సార్సీపి మైనార్టీ నాయకుడు సయ్యద్ ముస్తఫా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర రాష్ట్ర సమితి అధ్యక్షుడు రాజు గౌడ్, 19వ వార్డ్ వై ఎస్ ఆర్ సి పి మైనారిటీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్, యూత్ కోఆర్డినేటర్ ఎం గౌస్ , కలాం, అక్బర్, రాయప్ప, షన్మాద్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ఆంగ్లమాధ్యమంతోనే ఉన్నత భవిష్యత్తు

జగన్ పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. అబుల్ కలాం జయంతిని 2008లో మైనార్టీ వెల్ఫేర్ డేగా నాటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. విద్యాసంస్థల అభివృద్ధి కోసం అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. 1947 నుంచి 1958 వరకు మౌలానా విద్యాశాఖ మంత్రిగా విశేష సేవలు అందిచారని కొనియాడారు. అనేక విద్యా సంస్థలను పునాది వేసినట్లు చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ.. ప్రజాసంకల్ప యాత్రలో పేదరికంను, వెనుకబాటును అతి దగ్గరగా చూశానని అన్నారు. దీనంతటికీ కారణం పిల్లలకు నాణ్యమైన విద్యలేకపోవడమే పేర్కొన్నారు.

మీ పిల్లలు ఏ పాఠశాలలో చదవుతున్నారు..

2011 జనాభా లెక్కల ప్రకారం మన రాష్ట్రంలో నిరక్షరాస్యత 33శాతం. దేశంలో 27శాతం ఉంది. దేశ సరాసరి కంటే చాలా వెనుకబడి ఉన్నాం. ఈ దారిద్యం పోవాలి అంటే పిల్లలకి ఉన్నత విద్యను అందించాలి. ఒక దీపం గదికి వెలుగునిస్తే.. చదువుల దీపం కుటుంబానికి, దేశానికి వెలుగునిస్తుంది. ప్రపంచంతో పోటీ పడే స్థాయికి మన పిల్లలు ఎదగాలి. అది ఒక్క ఇంగ్లీష్ మీడియం పాఠశాలలతోనే సాధ్యం. దానికి అనుగుణంగానే ప్రభుత్వం ఇటీవల ఓ జీవోను విడుదల కూడా చేసింది. కార్యాచరణ కూడా రూపొందించింది. కానీ ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు, ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీనటుడు పవన్‌కల్యాన్ వంటి వారు చాలా దారుణంగా మాట్లాడారు. పేదవాడికి ఇంగ్లీషు మీడియం ఎందుకని చులకన చేశారు. ఈ సందర్భంగా వారందరికి నేను సవాలు విసురుతున్నా.. చంద్రబాబు కుమారుడు, మనవడు ఏ మీడియంలో చదువుతున్నారు?. పవన్ కల్యాన్ కుమారులు ఏ మీడియంలో చదువుతున్నారు?. పిల్లల్ని మంచి చదవులు ఇవ్వకపోతే వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారుతుంది. పిల్లలకి ఉన్నత చదవులు అందించాలని అనే సంకల్పంతో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోంది. దానిపై ప్రతిపక్ష నాయకులు బుదరజల్లడం నిజంగా దారుణం.

మన పిల్లలకు చదువు చెప్పకపోతే దేశం నష్టపోతుంది. ప్రతి చదువు కోసం ఏ పేదింటిలో కూడా అప్పులపాలు రాకుండా ఉండాలి. ఆ దిశగా అడుగులు వేస్తునే డిసెంబర్ నెలాఖరులో గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నాం. నవంబరు 14న స్కూళ్లలో నాడు-నేడు కార్యక్రమం మార్పు కోసం శ్రీకారం చుడుతున్నాం. నేడు స్కూళ్లు ఎలా ఉన్నాయని చూపిస్తాం. ప్రతి స్కూల్‌లోనూ బాత్‌రూం, నీళ్లు, బ్లాక్‌బోర్డు, పర్నీచర్, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు ఉండాలి. ప్రతి స్కూల్‌కు పెయింటింగ్ ఉండాలి. రేపు సంవత్సరం మొదలు ప్రతి సంవత్సరం ప్రభుత్వ స్కూళ్లను ఇంగ్లీష్ మీడియం చేస్తూ, తెలుగు, ఉర్దూ బాషను తప్పని సరి చేస్తాం. మీడియం మాత్రం ఇంగ్లీష్ చేస్తాం. 1 నుంచి 6వ తరగతి వరకు పూర్తిగా ఇంగ్లీష్ మీడియం చేస్తాం. తరువాత సంవత్సరం 7, ఆ తరువాత 8, 9, 10 ఇలా ఏటేటా ఇంగ్లీష్ మీడియం చేస్తాం.

మదర్సా బోర్డు ఏర్పాటుకు ఆదేశాలు

డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా ఇక్కడికి వచ్చే ముందు.. మదర్సాల గురించి ఆలోచించాలని కోరారు. ఇందుకోసం మదర్సా బోర్డు ఏర్పాటు చేయాలని మంత్రికి ఆదేశాలు జారీ చేస్తున్నాం. అక్కడి పిల్లలకు కూడా మోడ్రన్ ఎడ్యుకేషన్ తీసుకురావాలి. ఉర్దూ, ఖురాన్‌లో రాణిస్తునే మరో వైపు ఇంగ్లీష్ చదువులు చదివేలా రెండు బ్యాలెన్స్ చేస్తూ అమ్మ ఒడి పథకాన్ని వాళ్ల వద్దకు కూడా తీసుకువెళ్తాం.

మార్చి నుంచి వైయస్ఆర్ పెళ్లి కానుక

గతంలో పెళ్లి కానుక చంద్రబాబు పెట్టారు. ఈ పథకం ఆగిపోయింది. నవంబర్ 2018 నుంచి ఈ పథకం తెరమరుగు అయ్యింది. చంద్రబాబు పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. కొంచెం టైం ఇస్తే మార్చిలో వైయస్ఆర్ పెళ్లి కానుక తీసుకువస్తాం. గతంలో చంద్రబాబు ఇచ్చిన దానికంటే వైయస్ఆర్ పెళ్లి కానుక రెట్టింపు చేస్తూ రూ.1 లక్ష ఇస్తాం. మౌజమ్, మౌలానాలకు గౌరవవేతనాలు పెంచి ఇస్తాం. దీనికి కొంచెం సమయం ఇవ్వమని కోరుతున్నాను. మసీదుల సంఖ్య పెంచుతాం. ఇస్తామన్న రూ.15 వేలు ఇచ్చి తీరుతామని తెలియజేస్తున్నా. మీ అందరి చల్లని దీవెనలు, ఆశీస్సులు ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నా అని అన్నారు.

## అక్రమాలకు పాల్పడితే సహించం

వనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అమలు చేస్తున్న పథకాల్లో అక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేదిలేదన్నారు. అంగన్‌వాడీలకు చేరాల్సిన సరుకులను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గత ప్రభుత్వ హయాంలో టీడీపీ నేతలు భారీగా దోపిడీ చేశారని.. సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి వనిత స్పష్టం చేశారు.

## ఆర్టీసీ సమ్మెపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రభుత్వాన్ని, ఆర్టీసీ యాజమాన్యాన్ని అనేకసార్లు తాము కోరామని గుర్తుచేసింది. తమకూ కొన్ని పరిమితులు ఉంటాయని, ఇలాగే చేయాలని ఆదేశించలేమని పేర్కొన్న హైకోర్టు.. విచారణను రేపట్టికి వాయిదా వేసింది. ఇక, రాష్ట్రంలోని పలు రూట్లను ప్రవైటీకరిస్తూ రాష్ట్ర మంత్రిమండలి చేసిన తీర్మానాన్ని విచారణ సందర్భంగా ప్రభుత్వం హైకోర్టుకు సమర్పించింది.

## 21న సీఎం జగన్ ముమ్మిడివరంలో పర్యటన

వైఎస్ జగన్ తక్షణమే స్పందించారని గుర్తుచేశారు. నష్టపరిహారం కోసం ఓఎన్జీసీ, కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రిని సీఎం జగన్ సంప్రదించారని పేర్కొన్నారు. సీఎం ముమ్మిడివరం పర్యటనలో ఆ నష్టపరిహారాన్ని అందిస్తారన్నారు. ఆ రోజు మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ రూ.9 లకు పెంచే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని చెప్పారు. రాష్ట్రంలో 84 బంక్‌లను గుర్తించామని వెల్లడించారు. డీజిల్ కొట్టించుకున్న రోజునే స్మార్ట్ కార్డు ద్వారా సబ్సిడి వస్తుందని స్పష్టం చేశారు. డీజిల్ సబ్సిడి కోసం మత్స్యకారులు గతంలో మాదిరిగా ప్రభుత్వాలు చుట్టు తిరిగే పరిస్థితి లేదని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం మత్స్యకారులను పట్టించుకోలేదని మంత్రి మోపిదేవి మండిపడ్డారు.

## ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి

అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పథకాలను అర్హులందరికీ నిష్పక్షపాతంగా అందజేస్తూ.. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కరించినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని మంత్రి బొత్స తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి శంకర్ నారాయణ, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు.. అనంత వెంకట్రామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఉషాశ్రీచరణ్, దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, డాక్టర్ సిద్ధారెడ్డి, డాక్టర్ తిప్పేస్వామి, వై.వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, పెద్దారెడ్డి, ఎంపీ తలారి రంగయ్య, అధికారులు పాల్గొన్నారు.

## మాతృభాషను చంపుతామంటే ప్రజా వ్యతిరేకం తప్పదు

ఏ పదవిలో ఉన్నా ఏపీ అభివృద్ధిని కాంక్షిస్తారని పేర్కొన్నారు. రాజ్యాంగ పదవుల్లో పెద్దల పట్ల ఇలా మాట్లాడటం మంచిపద్ధతి కాదని కన్నా హితవు పలికారు. జగన్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇంగ్లీష్ మీడియాని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తుచేశారు.

ఎన్నో ఉద్యమాలు చేసి తెలుగుభాషకు ప్రాచీనహోదా తెచ్చుకున్నామని, మాతృభాషను చంపుతామంటే తాము వ్యతిరేకిస్తామని తెలిపారు. ప్రజాసమస్యలపై పోరాటానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు. ఇసుక సమస్యను మొదట లేవనెత్తింది తామేనని చెప్పారు. రాష్ట్ర సమస్యలపై ఏ పార్టీ పోరాటం చేసినా తమ మద్దతు ఉంటుందని, మద్యం పాలసీని వెంటనే అమలు చేసిన ప్రభుత్వం ఇసుక పాలసీని ఎందుకు అమలు చేయలేదని కన్నా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు.

## రోడ్డు ప్రమాదంలో ఆరుగురు మృతి

గ్రేటర్ నోయిడా: పశ్చిమ యూపీని హరియాణాతో అనుసంధానించే ఈస్ట్ పెరిఫెరల్ ఎక్స్‌ప్రెస్‌వేపై ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఆరుగురు మృతి చెందారు. మృతులలో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. మరో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం గ్రేటర్ నోయిడా పోలీస్ స్టేషన్ పరిధిలోని సైట్-5లో చోటుచేసుకుంది.

హరియాణాలోని బల్లాభగడ్‌లో జరిగిన పెళ్లికి హాజరైన 13 మంది కారులో తిరిగివస్తుండగా, గుర్తు తెలియని వాహనం వీరు ప్రయాణిస్తున్న కారును బలంగా ఢీకొంది. మృతులంతా బులంద్‌షహర్ పరిధిలోని మీరాపూర్ గులావఠీకి చెందినవారుగా తెలుస్తోంది.

## *10 లక్షల మంది ఉద్యోగాలు ఊడగొట్టారు: లోకేష్*

కర్నూలు: జిల్లాలోని కోడుమూరులో నారా లోకేష్ పర్యటించారు. పంచాయతీ భవనాలకు వైసీపీ రంగులు వేయడం దారుణమన్నారు. 4 లక్షల ఉద్యోగాలు ఇచ్చి 10 లక్షల మంది ఉద్యోగాలు ఊడగొట్టారని మండిపడ్డారు. టీడీపీ నేతలపై దాడులు చేస్తూ తిరిగి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అన్ని పథకాలకు సీఎం జగన్ కోతలు విధిస్తున్నారని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల ఆత్మహత్యలను ఎగతాళి చేస్తున్నారని లోకేష్ దుయ్యబట్టారు.

## స్నేహితుడి కుటుంబానికి చేయూత



భీమునిపట్నం: భీమిలి మండలం తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998 పదవ తరగతి బ్యాచ్ తన తోటి స్నేహితుడి కుటుంబానికి చేయూత నిచ్చారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన మిత్రుడు అంగటి జట్లయ్య అకాల మరణానికి గురయ్యాడు. ఈ సందర్భంగా అతనికి నివాళులర్పిస్తూ వాళ్ళ కుటుంబ సభ్యులకు మా మిత్రులందరి తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారివంతు ఆర్థిక చేయూతగా వాళ్ళ పిల్లల పేరు మీద ఇరవై వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్ పథకం లో ఫిక్స్ డిపాజిట్ చేసి, మిత్రులు ఆయన భార్య, పిల్లలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిత్రులు మాట్లాడుతూ ఇది వరకు మేము తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు రెండు లక్షల రూపాయలతో కళావేదిక నిర్మాణం చేసినట్లు తెలిపారు. అయితే అదేసమయంలో మిత్రుడు గంధం రామారావు అకాల మరణంతో దిక్కుతోచని పరిస్థితిలో ఉన్న వారి కుటుంబ సభ్యులకురూ ముప్పయి వేల రూపాయులు పోస్ట్ ఆఫీస్ పథకం లో ఫిక్స్ డిపాజిట్ చేసి అప్పటి గురువుల చేతుల మీదుగా అందజేయడం జరిగిందని చెప్పారు. ఇదే విధంగా ఈ సేవా కార్యక్రమాలు మరింత విస్త ృతం చేసేందుకు ప్రయత్నిస్తున్నామని దానికి మా మిత్రబ ృందం యొక్క సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో తాటిపూడి త్రినాథ్, సరగడ రవికుమార్, నక్కా శివ, బోని ఈశ్వరరావు, బోని అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## మానవ వనరుల అభివృద్ధికి నైపుణ్యంతో కూడిన విద్య

### జాతీయ విద్యా దినోత్సవ సభలో గీతం వైస్ ఛాన్సలర్



సాగర్‌నగర్ః మానవ వనరులను దేశ అభివృద్ధికి ఉపయోగించుకోవాలంటే నైపుణ్యంతో కూడిన విద్య అవసరమని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ పేర్కొన్నారు. మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినోత్సవం మరియు జాతీయ విద్యా దినోత్సవ సందర్భంగా సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిగా హాజరై ప్రసంగించారు. నాగరికతతో పాటు మానవ అభివృద్ధి అంతరిక్షాన్ని చేరే దిశగా సాగుతోందని, జనాభా పెరుగుదలను సమస్యగా పరిగణించే దశనుంచి మానవ వనరులుగా అభివృద్ధి కోసం వాడుకునే దిశగా ప్రపంచ దేశాలు అడుగులు వేస్తున్నాయని అన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు నిరంతర అద్యయనం చేయడం ద్వారా నేటి తరం అలోచన స్థాయికి తగిన విధంగా విజ్ఞానాన్ని అందించవచ్చు అన్నారు. కేంద్ర ప్రభుత్వం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా విద్యా రంగంలో పెను సంస్కరణలను తీసుకురానున్నదన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌కు ఘన నివాళులుఅర్పించారు. కార్యక్రమంలో గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

## ఉత్సాహంగా పడవల పోటీలు



భీమునిపట్నం: భీమిలి ఉత్సవాలలో బాగంగా ఆదివారం మధ్యాహ్నం సముద్ర తీరం లో పడవల పోటీలు ఉత్సాహం గా జరిగాయి. ఈ పోటీలను మంత్రి ము త్తం శెట్టి . శ్రీనివాస రావు ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మత్స్య కారులు అధిక సంఖ్య లో ఉన్నారని వారికి ఉత్సవా ల్లో తగిన ప్రాధన్యత కలిప్పించ వలసిన బాధ్యత ఉందని, అందులో బాగం గానే ఈ పడవ ల పోటీలు నిర్వహిస్తున్నామని వారు కూడా ఎంతో ఉత్సహంగా పాల్గొన్నారని అన్నారు. ఈ పోటీలను చూడడానికి జనం పెద్ద ఎత్తున తీరానికి వచ్చారు ఈ పోటీల్లో చేపలుప్పా డ కు చెందిన ప్రధమ స్థానము దౌలపల్లి. రాము, ద్వితీ య స్థానం సూరాడ. ఎ ర్రయ్య, త ృతీయ స్థానం కారి. అర్రెన్న లు గెలుపొందారు. ఈ కార్యక్రమం లో నర్సీపట్నం ఎం ఎల్ ఏ .పి ఉమా శంకర్, భీమిలి ఇన్ చార్జ్ ఎం.మహేష్, మైలపల్లి షణ్ముఖరావు, చంద్రశేఖర్, అల్లిపిల్లి నరసింగరావు, వాసుపల్లి. కొండబాబు, ఆర్. ప్రబాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

### సబ్సిడీపై గిరిరాజ కోళ్లు

దేవరాపల్లి: ఎస్సీ, ఎస్టీలకు గిరిరాజా, వనరాజ కోళ్ల పెంపకం లో భాగంగా ప్రభుత్వం 50 శాతం సబ్సిడీపై ఈ కోళ్లు వారికి అందిస్తున్నట్లు వెలుగు ఏపీఎం బి. డి. తిలక్ తెలిపారు. సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, యూనిట్ ధర పదహారు వందల ఇరవై రూపాయలు అయినప్పటికీ 50 శాతం సబ్సిడీ 810 రూపాయలు ఫోను లబ్ధిదారుడు కేవలం ఎనిమిది వందల పది రూపాయలు చెల్లిస్తే చాలుఅని అన్నారు. ఈ పథకం కేవలం ఎస్సీ, ఎస్టీలుకు మాత్రమే అవకాశం కలదని అలాగే గడ్డి తురుము యంత్రములు ఏ వర్గానికి చెందిన రైతు అయినా కొనుగోలు చేసుకోవచ్చని దీని ధర 29 వేల రూపాయలు కాగా సబ్సిడీ 15000 రూపాయలు ఫోను లబ్ధిదారుడు కేవలం 14 వేల రూపాయలు చెల్లిస్తే చాలని అన్నారు.

## ఓక్రిడ్జి విద్యార్థుల ప్రతిభ





భీమునిపట్నం : తగరపువలస లోని ఓక్రిడ్జ అంతర్జాతీయ స్కూల్ విద్యార్థులు పలు అంతర్జాతీయ క్రీడలలో పలు పతకాలు సాధిస్తూ అందరికి ఆదర్శముగా నిలుస్తూ భారత దేశ ప్రతిష్టను అంతర్జాతీయ యావని లో నిలబెడుతున్నారు . తాజాగా సనుతి , గ్రేడు 8 విద్యార్థిని అమెరికా లో ఫ్లోరిడా లో జరిగిన ట్రాటోల్ మరియు బియాతాల్ ఈవెంట్లలో 36 దేశాల విద్యార్థులతో పోటీపడి ప్రపంచ చాంపియన్ షిప్ గెలుచుకున్నారు . అలానే గ్రేడ్ 2 విద్యార్థి నితీష్ రాజ్ బ్యాంకాక్ లో జరిగిన అంతర్జాతీయ న ృత్య పోటీలలో కాంస్య పతకం గెలుచుకున్నారు,..ఈ పోటిలలో 396 విద్యార్థులు పాల్గొన్నారు. విహాన్ , గ్రేడ్ 6 విద్యార్థి విశాఖపట్నం లో జరిగిన రాష్ట్ర చదరంగం క్రీడలో అండర్ 9 విభాగము లో 4 వ స్థానము గెలుచుకున్నాడు . ఓక్రిడ్జ విద్యాసంస్థల విద్యార్థులు విజయం పట్ల పలువురు విద్యార్థుల తల్లితండ్రులు సంతోషము వ్యక్తపరిచి అభినందనలు తెలిపారు. సంస్థ డైరెక్టర్ నళిన్ కాంత్ శ్రీ వాస్తవ,ప్రిన్సిపల్ బిజుబేబీ విద్యార్థులు చదువులతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభ కనపరచటం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## తొట్లకొండ వద్ద టూరిస్ట్ బస్సు బోల్తా



భీమునిపట్నం: భీమిలి బీచ్ రోడ్డులో తొట్లకొండ వద్ద టూరిస్ట్ బస్సు బోల్తా పడిన ఘటనలో ముగ్గురు కి స్వల్ప గాయాలయ్యాయి. భీమిలి పోలీసులు ఇచ్చిన వివరాలు ప్రకారం విశాఖ లో ఉన్న అపోలో ఆసుపత్రి వైద్యులు, మిగతా వైద్యుల కుటుంబాలతో తొట్లకొండ సరదాగా టూరిస్ట్ బస్సులో వచ్చారు. మధ్యాహ్నం వరకూ ఈ ప్రాంతంలో సరదాగా గడిపి తిరిగి ప్రయాణం కాగా ఘాట్ రోడ్డులో బస్సు బ్రేకులు ఫెయిల్ అయి అక్కడే ఉన్న ఇనుప స్థంబానికి ఢీ కొట్టి ప్రక్కకు వాలిపోయింది. కాగా బస్సులో క్లీనర్ తో సహా ముగ్గురు కి స్వల్ప గాయాలయ్యాయనీ పోలీసులు తెలిపారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. భీమిలి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ శాఖ జోన్-3డీఈగా బి.సింహాచలం నాయుడు



మధురవాడః మధురవాడ జోన్ 3 ఈ పి డి సి ఎల్ డీఈ గా బోను సింహాచలం నాయుడు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కార్పొరేటర్ ఆఫీసులో డీఈ గా విధులు నిర్వర్తించి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు జోన్ 3 డి ఈ గా విధులు నిర్వహిస్తున్న జీ ప్రసాద్ ను జోన్ 2 డి ఈ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు జోన్ పరిధిలోని వివిధ సబ్ స్టేషన్లకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు , సిబ్బంది పుష్పగుచ్ఛాలను అందజేశారు. ఈ కార్యక్రమములో ఆయా సబ్ స్టేషన్లకు బదిలీపై వచ్చిన ఏఈ లు మధురవాడ ఏ ఈ గా ఎస్ వి ఎస్ రామ్మూర్తి, సాగర్ నగర్ ఏ ఈ గా సిహెచ్ వి రామారావు, ఆనందపురం ఏ ఈ గా ఏ సురేషుకుమార్, చిట్టివలస ఏ ఈ గా ఎన్ వి రమణలు వీళ్ళు అంతర్గత బదిలీల్లో భాగంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డి ఈ మాట్లాడుతూ విద్యుత్ వినియెగదారులకు మరింత నాణ్యమైన విద్యుత్తు ను అందించేందుకు సిబ్బంది సహకారంతో తనవంతు క ృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమములో పియం పాలెం ఏ ఈ డి నరేష్, పద్మనాభం ఏ ఈ ఏ జగనమోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగానికి బలమైన పునాది వేసిన మౌలానా అజాద్

ఆంధ్ర విశ్వకళాపరిషత్ః భారత దేశంలో బలమైన పునాదులను వేయడానికి మౌలానా అబుల్ కలామ్ అజాద్ విశేష కృషి చేసారని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. సోమవారం ఉదయం ఏయూలో మౌలానా జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా అజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం లభించిన తరువాత తొలి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అజాద్ ఎంతో దూరదృష్టితో పనిచేసి విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి విశేష కృషిజరిపారని గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయ సాధన దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

విద్య వ్యక్తిని ఉన్నతంగా తీర్చిదిద్దుతుందని, విద్య విలువను తెలుసుకుని ప్రతీ వ్యక్తి దీనిని అందిపుచ్చుకోవాలన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో రాష్ట్రంలో పాఠశాలల అభివృద్ధి, అమ్మఒడి పథకం, ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాలను సమర్ధంగా అమలు చేస్తోందన్నారు.

# ప్రపంచ స్థాయి పర్యాటక ప్రాంతంగా భీమిలి

- చారిత్రాత్మక, ఆధ్యాత్మిక, ప్రకృతి అందాలకు నెలవు
- ఉత్సవాల ముగింపు సభలో పురపాలక శాఖ మంత్రి బొత్స



భీమునిపట్నం: భీమిలి సముద్ర తీరాన్ని ప్రపంచంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. భీమిలి ఉత్సవ కార్యక్రమాలు ముగింపు సభలో ఆయన మాట్లాడుతూ , ప్రకృతి అందాలకు నిలయమైన ఈ ప్రాంతంలో చారిత్రక ఆధ్యాత్మిక స్థలాలు కూడా ఉండడం మన అద ృష్టం అని చెప్పారు. ఉత్సవం అంటే ఆ ప్రాంతం యొక్క సంస్క ృతి సాంప్రదాయాలు ఔన్నత్యాలను గురించి చెప్పడమే నని చెప్పారు, అదేవిధంగా మంత్రి శ్రీనివాసరావు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉత్సవాలను ఏర్పాటు చేయడం ప్రశంసనీయమన్నారు.

ఏపీఐఐసీ చైర్మన్ అయిన సినీనటి కే రోజా మాట్లాడుతూ విశాఖ , భీమిలి ప్రాంతాలను జాతీయ నగరంగా అభివ ృద్ధి చేసి పర్యాటకాన్ని అందరికీ అందిస్తామన్నారు. సినిమాలో తాను నటించిన రోజులను జ్ఞాపకం తెచ్చుకున్నారు. ఆనాటి భీమిలి అందాల గురించి తెలిపారు. పాండవులు తిరిగిన ప్రదేశం కాబట్టి భీమునిపట్నం పేరు వచ్చిందని, ఇప్పుడు ఎమ్మెల్యే అయిన భీముడు ప్రజల అండదండలతో జగనన్న ఆశీస్సులతో ఈ ప్రాంతాన్ని అభివ ృద్ధి చేస్తారని చెప్పారు.

తెలుగు భాష సంఘం అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ పూర్వకాలం నుంచి కవులు తమ ప్రాంతాన్ని భాషను అభివ ృద్ధి చేసిన రాజులను స్తుతిస్తూ అభివ ృద్ధి చేసిన విధాన్ని చాటి చెప్పారన్నారు. పట్నానికి చెందిన ప్రముఖులు, గోదావరి నది లోని బోటు వెలికి తీసిన ధర్మాడి సత్యం బ ృందాన్ని సత్కరించారు. టూరిజం శాఖ ఎం డి ప్రవీణ్ కుమార్ ఉత్సవాల ముగింపు ప్రకటనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు , వి ఎమ్ ఆర్ డి ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్, విశాఖ ఎం.పి. ఎం వి వి సత్యనారాయణ , శాసన సభ్యులు అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ , విశాఖ మాజీ ఎం.పి. హరిబాబు, నాయుకులు మల్ల విజయ ప్రసాద్, వంశీ క ృష్ణ ,విజయనిర్మల, పెదబాబు, గాడు వెంకటప్పడు, డి. కొండబాబు తదితరులు పాల్గొన్నారు.



## డయల్ యువర్ కమిషనర్‌కు 19 ఫిర్యాదులు

### జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన



విశాఖపట్నం: జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ (నెం.1800-4250-0009) కార్యక్రమానికి 19 ఫిర్యాదులు అందినట్లు జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన పేర్కొన్నారు. 1వ జోన్ నుండి 4, రెండవ జోన్ 1, 3వ జోన్ 2, 4వ జోన్ 3, 5వ జోన్ 5, 6వ జోన్ 2, అనకాపల్లి 1, సిఎంఓహెచ్ 1, భీమిలి 0 కాల్స్ అందాయి. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి 3 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కోరారు.

**జివిఎంసి స్పందనకు 147 ఫిర్యాదులు**

జివిఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 147 ఫిర్యాదులు అందినట్లు జివిఎంసి కమిషనర్ డా॥ జి. సృజన తెలిపారు. ఇందులో ప్రధాన కార్యాలయానికి - 68, 1వ జోన్‌కు సంబంధించి 22, జోన్ 4కు సంబంధించి 10, జోన్ 5కు సంబంధించి 39, 6వ జోన్‌కు సంబంధించి 8 ఫిర్యాదులు అందాయి. జోన్2, 3, అనకాపల్లి, భీమిలిలకు నుండి నిల్ ఫిర్యాదులు వచ్చాయి. స్పందనలో నమోదైన ఫిర్యాదులను తక్షణం పరిష్కరించాలని, అదేవిధంగా సదరు విషయాన్ని ఫిర్యాదుదారులకు తెలియజేయడంతో పాటు స్పందన రిజిష్టర్‌లో నమోదు చేయాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదులను స్వయంగా పరిశీలించి 3 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కోరారు.



## పింఛన్ బకాయి చెల్లింపుల సమస్యకు పరిష్కారం

విశాఖపట్నం: జివిఎంసి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కు సంబంధించిన ఫిబ్రవరి నెల నుండి పింఛన్ బకాయిలు జిల్లా ట్రెజరీ అధికారిని సంప్రదించినా పరిష్కారం కాకపోవడంతో సోమవారం జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజనకు వినతిపత్రం సమర్పించి పరిష్కరించవలసిందిగా కోరినట్లు సంఘ అధ్యక్షుడు పి.నాగరాజు కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారం రోజుల్లో చర్యలు తీసుకొని పింఛన్ బకాయిలు చెల్లించవలసిందిగా జివిఎంసి కమిషనర్ డా॥ జి.సృజన ట్రెజరీ అధికారులను ఆదేశించినారు. అందుకు పింఛన్‌దారుల తరపున అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## యూజీ ఎడ్యుకేషన్ బిఓఎస్‌గా డాక్టర్ టి.షారోన్ రాజు

### ఉత్తర్వులు అందజేసి అభినందించిన వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ కళాశాలల్లో నిర్వహిస్తున్న ఎడ్యుకేషన్ విభాగ యూజీ కోర్సులకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్‌గా ఐఏఎస్ఇ ఆచార్యులు టి.షారోన్ రాజు నియమితులయ్యారు. సోమవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో షారోన్ రాజుకు ఉత్తర్వులను అందజేసి అభినందించారు. కోర్సుల్లో కాలానుగుణంగా మార్పులు చేస్తూ, పటిష్టంగా నిర్వహించడానికి అవసరమైన విధానాల రూపకల్పన చేసి సమర్ధవంతంగా అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో అకడమిక్ డీన్ ఆచార్య కె.వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఆర్‌సెట్‌కు 80.39 శాతం హాజరు

- ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు
- 13న ప్రాథమిక కీ విడుదల
- 15 వరకు అభ్యంతరాలు, సూచనలు స్వీకరణ
- కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు



ఆంధ్ర విశ్వకళాపరిషత్ః రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాలలో పరిశోధనలకోసం నిర్వహిస్తున్న ఏపిఆర్‌సెట్ 2019కు 80.39 శాతం హాజరు నమోదయినట్లు కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8 నుంచి 11వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షలను నిర్వహించామన్నారు. మెత్తం 16885 మంది విద్యార్థులు దరఖాస్తు చేయగా వీరిలో 13574 మంది పరీక్షకు హాజరయ్యారన్నారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయన్నారు.

పరీక్షల ప్రాథమిక కీని ఈ నెల 13వ తేదీన విడుదల చేస్తామని, 15వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థులు తమ అభ్యంతరాలు, సూచనలు తగిన ఆధారాలను జతచేసి తమకు పంపాలని కోరారు. అభ్యంతరాలు, సూచనలను కేవలం ఈ మెయిల్ aprcetobjections2019@gmail.com ద్వారా పంపాలని తెలిపారు. నిర్ణీత కాలం తరువాత వచ్చే అభ్యంతరాలను పరిగణలోనికి తీసుకోవడం జరగదన్నారు. పూర్తి సమాచారం కోసం 0891 2730148 నంబరుకు, ఏపీఆర్‌సెట్ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చును.

## సింహాద్రినాధునికి అన్న ప్రసాదానికి 1 లక్ష విరాళం

సింహాచలం : సింహగిరికొండపై వేంచేసియున్న సింహగిర వాసునికి విశాఖ కిర్లంపూడి ప్రాంతానికి చెందిన ఎం తాయారమ్మఅనే స్వామి భక్తురాలు 1లక్ష రూపాయలు విరాళం ను స్వామి అన్నప్రసాధం గాను సమర్పించారు ఈ చెక్ ను సోమవారంనాడు ఆయన కుటుంబ సభ్యులు సమేతంగా ఆలయ ఈ ఓ ఎం వెంకటేశ్వర్లు కు అంద జేశార . అనంతరం ఆలయ అధికారులు వారికి స్వామి వారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు



# విజయభాను సంపాదకీయం

## మూకరాజ్యం

ఢిల్లీలో న్యాయవాదులు, పోలీసుల మధ్య ఘర్షణ వృత్తి విలువల పతనానికి, వ్యవస్థల బలహీనతకు అద్దం పడుతున్నది. చట్టానికి పరిరక్షకులుగా వ్యవహరించవలసిన వర్గాలు దిగజారిపోయి ఘర్షణ పడితే, ఇక చట్టబద్ధ పాలనకు అర్థమేముంటుంది! న్యాయస్థాన ప్రాంగణంలోనే మూకరాజ్యం నెలకొనడం తీవ్రంగా పరిగణించలసిన విషయం. సాధారణంగా ఘర్షణలకు చిన్న ఘటన లే కారణంగా కనిపిస్తాయి. కానీ లోతుగా పరిశీలిస్తే వ్యవస్థాగత లోపాలు ఒక చిన్న ఘటన ద్వారా బయటపడ్డాయని అర్థమవుతుంది. ఢిల్లీలోని తీస్ హజారీ న్యాయస్థాన ప్రాంగణంలో వాహనాల పార్కింగ్ విషయమై లేదా రెండు వాహనాలు ఢీకొనడం వల్ల పోలీసులకు, న్యాయవాదులకు వివాదం చెలరేగింది. పోలీసులు కొందరు న్యాయవాదులను లాకప్‌లో పడేసి కొట్టారని కూడా అంటున్నారు. ఈ ఘటన రెండువర్గాల ఘర్షణ తీవ్రమైంది. న్యాయవాదులు పోలీసు వాహనాలను దగ్ధం చేశారు. పోలీసుల కాల్పుల్లో ఇద్దరు న్యాయవాదులు గాయపడ్డారు. ఘర్షణలో 20మంది పోలీసులు గాయపడ్డారు. పలువురు న్యాయవాదులకు కూడా గాయాలయ్యాయి. ఆ తరువాత సోమవారం న్యాయవాదులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా న్యాయవాదులు ఒక పోలీ సు అధికారిపై దాడిచేశారు. ఈ ఘటన పోలీసుల్లో ఆగ్రహాన్ని రగిలించింది. పోలీసులు తమ కుటుంబాలతో సహా తమ అధికారి కార్యాలయం ముందు నిరసనకు దిగారు. న్యాయవాదులు, పోలీసు ల వ్యవహారసరళి సామాన్య ప్రజలకు ఎటువంటి సందేశాన్నిస్తుంది? ఢిల్లీ హైకోర్టు న్యాయస్థాన ప్రాంగణంలో జరిగిన ఘర్షణపై న్యాయవిచారణకు ఆదేశించింది. ఈ గొడవతో సంబంధం ఉన్న ఇద్దరు పోలీసు అధికారులను బదిలీ చేయాలని ఆదేశించింది. ఒక ఏఎస్ఐ సస్పెండ్ కాగా ఒక కానిస్టేబుల్‌పై శాఖాపరమైన చర్య తీసుకుంటున్నారు. ఈ ఘర్షణతో సం బంధం ఉన్న న్యాయవాదులపై పోలీసులు ఎఫ్ఐఆర్ ఆధారంగా ఒత్తిడిలతో కూడిన చర్యలు తీసుకోకూడదని న్యాయస్థానం పేర్కొన్నది. దీంతో న్యాయస్థానం తమపైనే చర్య తీసుకొని న్యాయవాదులను వెనుకేసుకొస్తున్నదనే అభిప్రాయం పోలీసులకు ఏర్పడ్డది. పోలీసులు న్యాయవాదులపై కక్షసాధించే అవకాశం ఉండకూడదనేది న్యాయస్థాన ఉద్దేశమై ఉంటుంది. తాజా ఉదంతంలో పోలీసుల వైపు తప్పున్నట్టయితే న్యాయం పొందడానికి బార్ కౌన్సిల్, న్యాయస్థానం ఉన్నాయి. పైస్థాయి పోలీసు అధికారుల తో కూడా సంప్రదింపులు జరుపవచ్చు. కానీ న్యాయమార్గాన్ని వదిలి కండబలం ప్రదర్శించడమేమిటి? కొన్నేండ్లుగా న్యాయవాదుల వ్యవహారసరళి ఏ మాత్రం గౌరవప్రదంగా, బాధ్యతాయుతంగా లేదు. గతంలో జేఎన్‌యూ విద్యార్థి నాయకుడు కన్నయ్య కుమార్ కోర్టుకు హాజరుకావడానికి వస్తే, కొందరు న్యాయవాదులు అత డి మీద, ఆయనతో పాటు వచ్చిన విద్యార్థులు అధ్యాపకుల మీద, పాత్రికేయుల మీద దాడులు చేశారు. పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. న్యాయ ప్రక్రియపై నమ్మకం పెంచవలసిన వారు న్యాయస్థాన ప్రాంగణంలోనే మూకదాడులకు దిగడమేమిటి? ఈ న్యాయవాదులపై ఇప్పటివరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు? తాజా ఉదంతంలో పోలీసులతో ఘర్షణను చిత్రీకరిస్తున్న పాత్రికేయులను, సాధారణ పౌరులను కూడా వదలకుండా దాడిచేశారు. న్యాయదేవత కండ్లముందే ఏమిటీ మూకరాజ్యం! న్యాయవాదుల దాడుల పట్ల పోలీసులు వారి కుటుంబాలు నిరసన ప్రదర్శన చేపట్టడం కూడా ఉపేక్షించలేని ఉదంతం. కిందిస్థాయి పోలీసులలో ఎంతోకాలంగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ ఘటనతో బయటకువచ్చి ఉంటుంది. ఈ ఒక్క వివాదం చుట్టే తిరుగకుండా, కిందిస్థాయి పోలీసు ల కష్టసుఖాలపై అధ్యయనం జరిపి వారిని సమాధానపరుచాలె. పోలీసు శాఖలో సంస్కరణలు అనగానే రాజకీయజోక్యం లేకుండా అపరిమిత అధికారులు కట్టబెట్టడమనే తప్పుడు సూచనలు చర్చకు వస్తున్నాయి. ఇటీవల నిరసనకు దిగిన పోలీసులు వివాదాస్పద అధికారిణి కిరణ్‌బేడీని అభిమానిస్తూ ఫొటోలు ప్రదర్శించడం ఇదే అప్రజాస్వామిక భావజాలాన్ని సూచిస్తున్నది. తమ చర్యలకు ఎదురు ఉండకూడదని పోలీసులు భావించకూడదు. పోలీసుల్లో జవాబుదారీతనం ఉం డాల్సిందే. పోలీసుల్లో వృత్తి విలువలను, వృత్తి ధర్మాన్ని, ప్రజాస్వామిక భావజాలాన్ని ఎట్లా నూరిపోయాలనేదే ప్రధాన అంశం. పోలీసులు వృత్తి నిబద్ధతను కలిగి ఉంటే ఒత్తిడులు తగ్గిపోతాయి. ప్రజల్లో గౌరవం పెరుగుతుంది. న్యాయవాదుల్లో కూడా వృత్తివిలువలను నెలకొల్పడానికి ఇదే రం గంలోని పెద్దలు పూనుకోవాలె. తీస్ హజారీ ఘర్షణ తదనంతర పరిణామాలు చట్టబద్ధ పాలనకు ఏర్పడిన ప్రమాదాన్ని సూచిస్తున్నది. చట్టాన్ని కాపాడవలసిన వ్యవస్థలు పతనం కావడం ఆందోళనకర పరిణామం. ఈ ఘటనలపై నిష్పాక్షిక దర్యాప్తు, విచారణ జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలె.

## యారాడ సముద్ర తీరంలో స్వచ్ఛభారత్



గాజువాక: యారాడ సముద్ర తీరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో సైకోమ్ సౌజన్యంతో సోమవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిద పాఠశాలలకు చెందిన విద్యార్థులు, అద్యాపకులు బృందాలుగా ఏర్పడి బీచ్ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైకాపా నాయకులు తిప్పలదేవన్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సంధర్భంగా దేవన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అన్నారు. ప్రకృతి రమణీయతకు అద్దం పట్టే యారడను అందంగా తీర్చి దిద్దాలన్న ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టిన నిర్వాహకులను ఆయన అభినందించారు. ఏపీ ఎన్జీసి డైరెక్టర్ ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సముద్ర తీర ప్రారంతాలలో వారం రోజుల పాటు ఈ కార్యక్రమం చేపడుతున్నామని, అందులో భాగంగా యారాడను ఎంపిక చేసుకొని ప్రతీ రోజు ఇక్కడ శుభ్రత చేస్తూ ఈ ప్రాంతానికి వచ్చే సందర్శకులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నోడల్ ఇంచార్జ్ పవన్ అగర్వాల్, ఏపీ నోడల్ అధికారి కోడాలి రఘుకుమార్, ఏపీ ఎన్జీఓ జిల్లా కో ఆర్డినేటర్ ఎ.రమేశ్, ప్రొజెక్టు ఆఫీసర్ బి.ప్రసాదరావు, స్థానికులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దయుంచి మా విగ్రహం మాకు ఇవ్వండి : జాగారపు శ్రీను



గాజువాక: విగ్రహం పెట్టేందుకు అనుమతిలేదని జాతిపిత మహాత్మాగాంధీ విగ్రాహాన్ని తొలగించి జీవియంసీ కార్యాలయానికి తరలించిన జీవీయంసీ అధికారులు విగ్రహాన్ని తిరిగి ఇవ్వాలని మహాత్మా మదర్‌తెరిసా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ జాగారపు శ్రీను జీవీయంసీ అధికారులను డిమాండ్ చేసారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సమస్యను పరిష్కరించాలంటూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ గాజువాక కణితిరోడ్డు వంటిల్లు జం.వద్ద మహాత్మాగాంధీ విగ్రాహాన్ని ఏర్పాటు చేసేందుకు గతేడాది జనవరి 30న సిద్ధపడగా అనుమతి లేదని మహాత్మాగాంధీ విగ్రాహాన్ని జీవియంసీ అధికారులు తొలిగించి జీవీయంసీ కార్యాలయానికి తరలించారని, ఇంతవరకు అనుమతులను మంజూరు చేయకపోవడంలో ఆంతర్యమేమిటిఅని ప్రశ్నించారు. ఇదేనా... జాతిపిత మహాత్మాగాంధీకిచ్చిన గౌరవం అని ప్రశ్నించారు. దేశంకోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు మహాత్మాగాంధీజి అని, కాని జీవీయంసీ అధికారులు ఒక సామాన్యునికిచ్చిన గౌరవం కూడా ఇవ్వకుండా విగ్రహాన్ని వేనులో వేసుకుని వెళ్ళిపోయారని ఇది అత్యంత హేయమైన చర్య అని వాపోయారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేసారు. అనుమతివ్వకపోతే మా విగ్రహం మాకు ఇవ్వండని కోరినట్లు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విగ్రహాన్ని శంకుస్థాపన చేయకపోతే తక్షణమే విగ్రహాన్ని అప్పజెప్పాలని సంబంధిత అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె.టి.రామారావు, కొప్పురామ్ కుమార్,రెయ్యి రత్నం, ఢిల్లీ, శివ, యాదవ్, వినోద్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసి చైర్మన్ రోజాను మర్యాదపూర్వకంగా కలిసిన పొట్టిమూర్తి



సింధియా/ములగాడ: భీమిలి ఉత్సవాలకు విచ్చేసిన ఏపిఐఐసి చైర్మన్ ఆర్.కె.రోజాను పారిశ్రామికప్రాంతానికి చెందిన కాపునేత, వైకాపా నాయకులు పొట్టిమూర్తి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేతో సత్కరించారు. విశాఖజిల్లాలో గత ఏపిఐఐసి ద్వారా కొత్తపరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసి స్థానిక యువతకు ఉపాది కల్పించేందుకు కృషి చేయాలని కోరారు. విశాఖలో పరిశ్రమలున్న స్థానికేతరులకు ఎక్కువ అవకాశాన్ని కొన్ని పరిశ్రమలు కల్పించడంతో చాలామంది యువత ఉపాది లేక ఆర్థికంగా ఇబ్బందులకు లోనవుతున్నారని దీనిని దృష్టిలో పెట్టుకొని చైర్మన్ రోజా యువతకు ఉపాది అవకాశాలను కల్పించేదిశగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పొట్టిమూర్తి తెలిపారు. పొట్టిమూర్తి వెంట వైకాపా ఐ.టి.వింగ్ లీడర్ కొల్లి నూకరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం

దేవరాపల్లి : మండలంలోని ముసిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఆజాద్ జన్మదినాన్ని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందదాయకం గా ఉందని ఆయన చేసిన సేవలను గురించి విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు పెద్దాడ వెంకటరమణ, సోమినాయుడు, శ్రీ లలిత, సుకన్య, ఫిజికల్ డైరెక్టర్ అప్పారావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కవి సమయం

### 'ప్రేమ'

సృష్టిలో తీయనిది ప్రేమోనోయ్
అనంతమైనది, అద్భుతమైనది ప్రేమ
ప్రపంచం అంతా ప్రేమమయం
సముద్రం నుండి అలలు
చంద్రుని నుండి వెన్నెల
సూర్యుని నుండి కిరణాలు
దైవం నుండి ప్రేమ దివ్యలీల
కర్మశ హృదయాన్ని మార్చే శక్తి
ప్రేమే సృష్టికి మూలం, జీవనాధారం
ప్రేమే ధర్మం, ప్రేమే భాష్యం
ప్రేమే కావ్యం, ప్రేమే సర్వశ్వం
ఎన్నటికీ మారనిది, త్యాగం కలిగి
ప్రతి ఫలాన్ని ఆశించనిది
నిత్యము, సత్యము, శాశ్వతము

...కవితా రచన
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : కార్తీక ; తిథి : పూర్ణిమ సా.6.36; భరణి రా.9.20; ఉ.శే.వ.7.39వ | మంగళవారం 12-11-2019

**మేషం** : దూర ప్రయాణాలు చేస్తారు. శరీర వత్తిడి, అలసటి ఎక్కువగా ఉంటుంది. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం. పత్రికా సంస్థలలోని వారికి పనిభారం, విశ్రాంతి లోపం వంటి చికాకులు అధికం. నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదాపడుట వల్ల ఆందోళనకు గురవుతారు.

**వృషభం** : సమయానికి నిద్రా, భోజనం ఉండదు. దీర్ఘరోగులు మాత్రం జాగ్రత్త అవసరం. నిరుద్యోగులకు ఉపశమనం కలుగుతుంది.

**మిధునం** : తఉద్యోగులకు పై అధికారుల వత్తిడి కలుగుతుంది. దూరపు బంధువులతో ఇష్టాగోష్టి చేస్తాడు. విందు, వినోద కార్యమాల్లో పాల్గొంటారు.

**కర్కాటకం** : నూతన వ్యాపారాలు చేయువారి వ్యవహారాలు అనుకూలించును. అవసరాలకు అనుకున్న సమయానికి ధనం చేతికి అందు తుంది. పాత సన్నిహితులను కలుసుకుంటారు. రాజకీయ నాయకులకు అనుకూలం. ఆరోగ్యం బాగుంటుంది.

**సింహం** : ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. రుణాలు మంజూరు అగును. బింధువుల కొరకు విలువైన వస్తువులను కొంటారు. సన్నిహితులతో కలిసి విందు, వినోద కార్యకలాపాలు సాగిస్తారు.

**కన్య** : హోటల్, కేటరింగ్ రంగాల్లోవారు పని వారితో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆలయ సందర్శనాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధిస్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఇతరుల మెప్పుకోసం శ్రమాధిక్యత, ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

**తుల** : ప్రయాణాల లోనూ, బ్యాంక్ వ్యవహారాలలోను ఇబ్బందులను ఎదుర్కొంటారు. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

**వృశ్చికం** : కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరవుతాయి. మీరు అనుకున్న సాహసో పేతమైన నిర్ణయాలు మంచి ఫలితాలనిస్తాయి. వ్యాపారాల్లో నిలదొక్కు కోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ఉద్యోగస్తులకు పై అధికారుల నుంచి ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. ప్లీడర్లకు, ప్లీడరు గుమస్తాలకు, వైద్యులకు అను కూలత


**ధనుస్సు** : స్థిరాస్థులు విక్రయించాలనే ఆలోచన విరమించు కోవడం మంచిది. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి. బ్యాంకు వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మీ కృషికి తగిన ప్రతిఫలం ఉంటుంది. స్త్రీలతో అతిగా సంభాషిం చటం వల్ల అపార్థాలకు గురికావలసి వస్తుంది.

**మకరం** :వృత్తిపరమైన సమా వేశాలకు అనుకూలం. లక్ష్యసాధనకు మీరే చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. న్యాయ, బోధన కళారంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. దీక్షా పట్టుదలతో అనుకున్న లక్ష్యం సాధిస్తారు. వ్యాపారాల్లో భాగస్వామి సహాయ సమకారం లభిస్తుంది.

**కుంభం** : రాజకీయ, సినీరంగ కళాకారులకు శుభప్రదం. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూర ప్రయాణాలకు సంబంధించి ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలంగా వాయిదాపడిన పనులు పూర్తిఅగును. పై అధికారుల మన్నలు పొందుతారు. **మీనం** : శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియ మైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగ స్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారి స్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సా హపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి..

# చందన రూపుడు... సింహాచలేశుడు

సంకీర్తన



దేశంలోని అన్ని నారసింహ క్షేత్రాల్లో విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం క్షేత్రం అతి ప్రాచీనమైనది. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ విశాఖపట్నం నగరానికి 11 కి.మీల దూరంలో తూర్పు కనుమల్లోని సింహగిరిపై సముద్రమట్టానికి 800 అడుగుల(244మీ)ఎత్తున ప్రశాంత వాతావరణంలో శ్రీవరాహ లక్ష్మీ న ృసింహ స్వామి ఆలయం ఉంది. ఇక్కడ స్వామి స్వయంభువుగా వెలిశారు. సింహాచలం ప్రముఖ హిందూ పుణ్యక్షేత్రంగా ఉంది. విశాఖ పరిసర ప్రాంతాలతో పాటు ఉత్తరాంధ్ర, ఒడిశా ప్రాంత భక్తులంతా సింహాద్రి అప్పన్నగా పిలుచుకునే వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఇక్కడ కొలువ్కె ఉన్నాడు. నిత్యం చందనంతో కప్పబడి కనిపించే ఈ స్వామి నిజరూప దర్శన సమయాన్ని చందన యాత్ర లేదా చందనోత్సవం అని అంటారు. ఇది ప్రతి సంవత్సరం వ్కెశాఖ శుద్ధ తదియ (మే నెలలో) వస్తుంది.

ఆలయ చరిత్ర-స్థల పురాణం

స్వయంభూవ్కెన సింహాచల శ్రీవరాహ లక్ష్మీ నృసింహస్వామి వారికి ఇక్కడ 11వ శతాబ్దంలో ఆలయాన్ని నిర్మించినట్లు స్థలపురాణం బట్టి తెలుస్తోంది. కళింగ శైలిలో నిర్మించిన ఈ ఆలయం అదుతేమైన శిల్ప కళ, అందమైన గోపురాలతో భక్తులకు కనువిందు చేస్తుంది. ఆలయంలో పలు చారిత్రక సందరాల్లో వేసిన శిలా శాసనాలు చారిత్రక పరిశోధకులను ఆకర్షిస్తాయి. సత్యకాలంలో వేదాలు అపహరించిన హిరణ్యాక్షుడిని సంహరించిన వరాహ అవతారం, ఆ తర్వాత యుగంలో హరి ద్వేషంతో.. భక్తులను హింసించిన హిరణ్యకశిపుని వధించిన న ృసింహావతారాల కలయికగా.. స్వామి ఇక్కడ వరాహ న ృసింహ స్వామిగా స్వయం వ్యక్తమయ్యారు. పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఇక్కడ రోజూ నాలుగు వేదాలు, నాలాయిర దివ్య ప్రబంధాలు, పురాణాలు స్వామి వారి సన్నిధిలో పారాయణ చేస్తారు. ఇది దక్షిణ భారతదేశంలోని ముఖ్యమైన వ్కెష?వ పుణ్యక్షేత్రాల్లో ఒకటి. తిరుపతి తర్వాత అత్యధిక ఆదాయం (రూ.52 కోట్లు)కలిగిన దేవాలయమిదే. ఏడాది మొత్తంలో 12 గంటలు మాత్రమే దేవుడి నిజరూప దర్శనం భక్తులకు లభిస్తుంది. శ్రీవరాహ లక్ష్మీ న ృసింహస్వామి వారు ఏడాదిలో 364 రోజులు సుగంధ భరిత చందనంతో కప్పబడి ఉంటారు. భక్తులకు నిత్యం దర్శనం ఇచ్చేది.. ఈ చందన అవతారంలో వుండే స్వామి వారే. ఏటా ఒక్క వ్కెశాఖ శుద్ధ తదియ నాడు మాత్రమే.. అర్ధరాత్రి నుంచి మరుసటి రోజు మధ్యాహ్నం వరకూ ఆ నిజరూప దర్శనం ఉంటుంది. స్వామి వారి నుంచి తొలగించిన గంధాన్ని చందన ప్రసా దంగా భక్తులకు అందజేస్తారు. అలాగే గిరి ప్రదక్షిణ కూడా ఇక్కడ ప్రత్యేకంగా జరిగే ఉత్సవం. మిగతా సమయాల్లోనూ ఎంతో



రద్దీగా ఉండే సింహాచలం ఆలయం ఈ రెండు సందరాల్లో ఆంధ్ర, తెలంగాణ, ఒడిశా, పశ్చిమ బంగా, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి తరలివచ్చే లక్షల మంది భక్తులతో మరింత రద్దీగా మారుతుంది. ఈ సందర్భంగా ప్రత్యేక ఆర్జిత సేవలు ఉంటాయి. ఆలయంలో కప్ప స్తంభాన్ని ఆలింగనం చేసుకొని కోరికలు కోరుకుంటే అవి తీరుతాయనేది భక్తుల విశ్వాసం.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.P. No.119/2015
IN
O.S.No.286/1992

BETWEEN:
**Smt. S. Padmavathamma ...Decree holder**
**And**
**Venkata Surya Chinna Appala narasimha Raju (Died on 5-2-2011) and others. ...Judgment debtors.**
**To**
**R2: Datla Venkata Gopala Krishna Varma, S/o.Late Venkata Surya Chinna Appala narasimha Raju, Shamsher Towers, Flat No. 1/2, Ist Floor, Near Plaza market, TELO post, Jamshepur-531 004. Jharkhand State.**
**R3: Smt. Datla Rajeswari devi @ Padmavathamma, W/o. Late Venkata Surya Chinna Appala narasimha Raju, Shamsher Towers, Flat No. 1/2, Ist Floor, Near Plaza market, TELO post, Jamshepur-531 004. Jharkhand State.**
**...Respondents/Judgment debtors.**

Please take notice that the above numbered E.P. was filed by the Decree holder Under Order 21 Rule 32 of C.P.C. r/w Order 22 Rule 4 of C.P.C. for executing regular registered sale deed in respect of Decree schedule property in favour of the Decree holder; and the said E.P. stands posted to **04-12-2019 at 11.00 A.M.** for your appearance either in person or through your Advocate, before the Honorable Court, else the matter will be decided in your absence.

**BY ORDER OF THE COURT**
**G. RAMA CHANDRA RAJU**
**Flat No.1, Garuda Enclave,**
**Anthony Nagar Road,**
**Dandu Bazar,**
**Visakhapatnam-2**

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
E.A. No.463/18
IN
E.P.No.119/2015
IN
O.S.No.286/1992

BETWEEN:
**Smt. S. Padmavathamma ...Decree holder**
**And**
**Venkata Surya Chinna Appala narasimha Raju (Died on 5-2-2011) and others. ...Judgment debtors.**
**To**
**R7: Datla Satyanarayana Dev Varma, S/o.Late Venkata Ramabhadra Raju, D.No.305, Sowbhagyaraya Puram Colony (SR Puram Colony), Near Simhachalam, Pendurthi Mandalam, Visakhapatnam.**
**R10: Ganapathiraju Anantha Lakshmi, W/o.Late Prasad Varma,D.No.207, Purushotham Nagar Colony, Srikakulam.**
**...Respondents/Judgment debtors.**

Please take notice that the above numbered E.P. was filed by the Decree holder Under Order 21 Rule 32 of C.P.C. r/w Order 22 Rule 4 of C.P.C. for executing regular registered sale deed in respect of Decree schedule property in favour of the Decree holder. In the said E.P., E.A. 463/18 was filed under Section 50 of C.P.C to implead the proposed respondents 1 to 8 as Judgement Debtors 7 to 14. The above E.A. stands posted to **04-12-2019 at 11.00 A.M.** for your appearance either in person or through your Advocate, before the Honorable Court, else the matter will be decided in your absence.

**BY ORDER OF THE COURT**
**G. RAMA CHANDRA RAJU**
**Flat No.1, Garuda Enclave,**
**Anthony Nagar Road,**
**Dandu Bazar,**
**Visakhapatnam-2**

IN THE HON'BLE COURT OF THE SC ST COURT CUM XI ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.
I.A.No.465/2017 IN O.S.219/2011

**Between:**
**Sri. Yellapu Naga Suri Apparao. ... Petitioner**
**AND :**
**Shaik Mustafa and others. ...Respondent**

**Notice to Respondents No.1, 5 and 6 :**
**1).Shaik Mustafa, S/o Shaik Madeena, Muslim, aged 25 years, residing at Bhanu Nagar, HB Colony, Visakhapatnam.**
**5). Smt. Sarisa kama Poorna Mahalakshmi, W/o Venkata Rameswara Rao, Hindu, aged 33 years, residing at D. No.,54-12-7/3, Bhanu Nagar, HB Colony, Visakhapatnam.**
**6).Smt. Saragadam Uma Maheswari, W/o Satish Kumar, Hindu, aged 30 years, residing at D. No.,54-12-7/3, Bhanu Nagar, HB Colony, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above I.A.No.465/2017 by the Petitioner under Or.9 Rule 9 read with Section 151 of CPC for setting aside the dismiss for default order dt.21-02-2017 in O.S.No.219/2011 against all of you and the same has posted to **20-11-2019** for your appearance at **10.30 AM before the Hon'ble Court of the SC ST Court Cum XI AdditionalDistrict at Visakhapatnam** either in person or through an advocate failing which the matter will be decided in your absence.

**Smt C.Uma Devi**
**M.Venkata Ramana**
**Advocates**
**Visakhapatnam.**
**Ph.No.988505098**

## శివాలయాలకు బారులు తీరిన భక్తులు

చీడికాడ : కార్తీక మాసోత్సవాలలో రెండవ సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజామునుండే భక్తులు శివాలయాలకు బారులు తీరారు. వడ్డాది రామ లింగేశ్వరస్వామి, మల్లిఖార్జునస్వామి ఆలయాలలోను దిబ్బిలి, విజయ రామరాజుపేట, రాజాం, సీతయ్యపేట శివాలయాలలోను ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హర హర మహాదేవ శంభో శివ శంభో అంటూ భక్తులు శివనామస్మరణ, అయ్యప్ప మాలా ధారుల శరణు ఘోషతో ఆలయాలు భక్తులతో నిండాయి.

## శివనామస్మరణతో మారుమ్రోగిన గౌరీశ్వరుని ఆలయాలు

చోడవరం : కార్తీక మాసం రెండవ సోమవారం సందర్భంగా చోడవరం పట్టణంలోని స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయం, ముద్దుర్తి సంగమేశ్వరస్వామి ఆలయంతో పాటు గోవాడ, లక్కవరం, గవరవరం, జుత్తాడ, రాయపురాజుపేట, వెంకన్నఆలెం గ్రామాలలోని శివాలయాలు శివనామ స్మరణతో మారు మ్రోగాయి. తెల్లవారు జాము నుంచి మహిళలు నదీ స్నానాలు ఆచరించి కార్తీక దీపారాధనలు చేపట్టారు. అనంతరం స్థానిక శివాలయాలు, వేంకటేశ్వరస్వామి ఆలయాలలో స్వామి వారిని దర్శించి విశేష పూజలు చేపట్టారు. కాగా నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా చోడవరం స్వయంభూ గౌరీశ్వరస్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కొడమంచిలి గణేష్, చలపతిరావు తెలిపారు. తెల్లవారు జామునే 3 గంటలకు పార్వతీదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, పసుపు, కుంకుమతో పూజలు, మధ్యాహ్నం అన్నసమారాధన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## అరకులోయ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు నూతన భవనం నిర్మించుటకు స్థలం వెంటనే కేటాయించాలి

### సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యులు కిలో సురేంద్ర




అనంతగిరి : అరకులోయ నియోజకవర్గం, డుంబ్రిగుడ, మండలంలోని అరకులో గల ప్రభుత్వ హైస్కూల్ కు నూతన భవనం నిర్మించుటకు స్థలం వెంటనే కేటాయించాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కిల్లోసురేంద్ర డిమాండ్ చెయ్యడమైనది. గత రెండేళ్ల క్రితం అరకు ప్రభుత్వ హైస్కూల్ నూతన భవనం నిర్మించుటకు గతంలో 5 కోట్లు నిధులు మంజూరు చేసారని గతంలో ఈపాఠశాల భవనం మరియు హాస్టల్ నిర్మించుటకు అరకు సంత బయలు దగ్గర సర్వే నెం.77లో ఐదుఎకరాలు భూమి కేటాయించుటకు సర్వేలు జరిపినారు. స్కూల్‌కు స్థలము లేక మంజూరు అయిన నిధులు మురుగుతుంది. స్థలములేక భవన నిర్మాణం ఆగిపోయింది. 250 మంది విద్యార్థిని, విద్యార్థు లకు భవనం లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే స్కూల్ కు స్థలం కేటాయించాలని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యుడు కిల్లో సురేంద్ర డిమాండ్ చేయడమైనది. సోమవారం స్కూల్‌ను సందర్శించి స్కూల్ సమస్యలు తెలుసుకోవడమైనది. ఈ కార్యక్రమంలో సీపీయం మండలనాయకులు. ఏస్.బి పోతూరాజు, గిరిజన సంగం నాయకులు టి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

## దేముడు వార్డెన్ సేవలు చిరస్మరణీయం



దేవరాపల్లి : వార్డెన్, వేచలం మాజీ సర్పంచ్, వైస్సార్సీపీ నాయకులు వేచలపు దేముడు మాష్టర్ సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ విప్, మాడుగుల శాసనసభ్యులు బూడి ముత్యాల నాయుడు అన్నారు. మండలంలోని వేచలం గ్రామంలో సోమవారం జరిగిన సంస్మరణ సభలో దేముడు మాష్టర్ చిత్ర పటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. దేముడు మాష్టర్ విధులు నిర్వచించిన కాలంలో అనేక మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని అన్నారు. ఈయన సేవలు మరువలేనివని, దేముడు మాష్టర్ను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే బూడి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, వైస్సార్సీపీ నాయకులు కిలపర్తి భాస్కరరావు, కర్రి సత్యం, నాగిరెడ్డి శతారి నాయుడు, బలరాం, నందికోళ్ల దేముడు, వేచలపు రామారావు, గంటాన అప్పారావు, చీకటి శివ, వేచలపు ప్రకాష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న పలువురు అధికారులు



సింహాచలం: సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహ లక్ష్మీనారసింహ స్వామివారిని ఇన్‌కమ్‌ట్యాక్స్ ప్రిన్సిపల్ సీసీఐటి. అధికారులు శంకరన్ పిఆర్‌సిసిఐటిఏపి తెలంగాణ సిఆర్ పతి విశాఖ కామాక్షి హైదరాబాద్ పి ఎన్ శంకర్ హైదరాబాద్ ఎం భూపాల్ రెడ్డి విశాఖ మరియు ఎన్ఐఎఐజి శుక్లా ఐపీ స్ తదితర అధికారులు సోమవారం దర్శించు కున్నారు.



సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం.వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణ కుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్ప స్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమ గోత్ర నామా లతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండి తులు ఆశీర్వచనం పలికారు. అలయ కార్య నిర్వాహణా ధికారి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదలు అందజేశారు.

## కల్కి మానవ సేవాసమితి సహకారంతో కాలువలు, వాటిపై పలకలు ఏర్పాటు



పరవాడ:పరవాడ గ్రామంలో శ్రీ కల్కి మానవ సేవ సమితి మరియు గ్రామ ప్రజల సహకారంతో బొంకులదిబ్బ వీధి నందు శ్రమదానం కార్యక్రమం చేసారు.ఈ కార్యక్రమంలో వర్రి అప్పారావు ఇంటి నుంచి చుక్క అప్పారావు గారి ఇంటి వరకు మురికి కాలువ నిర్మించి దానిపై కాంక్రీటు పలకలు వేసి దానిపై కాంక్రీటు రోడ్డు నిర్మించదలిచారు. ఈ రోడ్డు నిర్మాణ ప్రారంభము గ్రామపెద్దలు పైల పోతినాయుడు (పెద్దింటి)చేతులు మీదగా ప్రారంభించారు. దీనిపట్ల పలువురు గ్రామప్రజలు హర్షం వ్యక్తము చేసారు. కార్యక్రమంలో డాక్టర్ పయిల సూర్యనారాయణమూర్తి, అగ్రిగోల్డ్ భాదితుల బాసట కమిటీ కన్వీనర్ పయిల హరీష్, భవణ నిర్మాణ రంగం మండల అధ్యక్షులు గెడ్డం రమణ, బండారు వెంకటరమణ, లాలం సన్యాసి రావు, పయిల నాయుడు, వర్రి సన్యాసినాయుడు, వర్రి మహేష్, గెడ్డం నాయుడు, రొంగలి రమేష్, చిరికి క్రిష్ణ, రుత్తల దేముడు బాబు, పరవాడ లోవరాజు మరియు కల్క మానవ సేవ సమితి పరవాడ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ట్రీమ్ షాపింగ్ వర్చువల్ టూర్ ఫిలిం



విశాఖపట్నం : నగరానికి చెందిన ... నాలుగు సార్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ అవార్డు అందుకున్న ... ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహింపబడుతున్న టీవీ టూరిజం వారి సమర్పణలో భాగంగా... హెచ్ డి ప్రైమ్ టీవీ టూరిజం ఒరిజినల్స్ కార్యక్రమం లో భాగంగా ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ... - మన టౌన్ లో... వ్యాపార చిత్రమాలిక ... ఎక్స్ట్రీమ్ షాపింగ్ వర్చువల్ టూర్ ఫిలిం... సోమవారం సంస్థ అధినేత మణి భూషణ్ కుమార్ దర్శకత్వంలో ... ద్వారకా నగర్లో ఏర్పాటు చేసిన రెస్టారెంట్ లో రెండవ ఎపిసోడ్ షుటింగ్ ముహూర్తపు షాట్‌ను డిఎఫ్ సీ సంస్థ అధినేత్రి లలిత చేతులమీదుగా క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా దర్శకుడు రచయిత మణి భూషణ్ మాట్లాడుతూ విశాఖపట్నం లో ఉండే వ్యాపార సంస్థల వివరాలను విశాఖ దర్శించే పర్యాటకులకు లేదా ప్రజలుకు ఈ వీడియో చిత్రాల ద్వారా అవగాహన కల్పిస్తూ వర్చ్యువల్ షాపింగ్ అనుభూతిని అందిస్తూ ఆతిథ్య రంగం మరియు పర్యాటక రంగం అభివృద్ధికి తోడ్పడేలా ఈ పర్యాటక రంగం అభివృద్ధికి తోడ్పడెలా ఈ చిత్రాలు రూపొందిస్తున్నాం అని తెలిపారు ... ఇది ఒక వీడియో షాపింగ్ టూర్ గైడ్ లా ఉంటుందని...రాబోయే రోజుల్లో మరిన్ని వ్యాపార సంస్థల వివరాలను మా ఈ చిత్రాల ద్వారా ప్రేక్షకులకు పరిచయం చేస్తామని తెలిపారు. నాణ్యమైన సేవలను మరియు రాయితీ లను ప్రతి ఒక్కరు... తెలుసుకుని.. పొందవచ్చు. ఈ కార్యక్రమానికి శ్రీ సన్ మూర్తి, సోషల్ మీడియా సెక్రెటరీ, హరికుమార్, పేరంబ్రాంచ్ డైరెక్టర్, బ్రహ్మకుమారి సంస్థ నుండి వచ్చిన సిస్టర్ రామేశ్వరి, రేణు మీరాణి, గ్రూపు సంస్థల చైర్మన్, సుజాత నటీనటులు గణేష్, ప్రణవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

ఎస్.రాయవరం : కార్తీక మాసోత్సవాలలో రెండవ సోమవారం కావడంతో శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వేకువజాము నుండే భక్తులు శివాలయాలకు బారులు తీరారు. శివాలయాలలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

## ఈ నెల 16న అంభేరుపురం గౌరీపరమేశ్వరుల అనుపు ఉత్సవం



చోడవరం : మండలంలోని అంభేరుపురం గ్రామంలో ఈ నెల 16 శనివారం గౌరీపరమేశ్వరుల అనుపు మహోత్సవం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఉత్సవ కమిటీ తెలిపారు. ఉత్సవంలో భాగంగా గ్రామంలోని వీధులు, ప్రధాన రహదారిలో విద్యుత్ దీపాలంకరణతో పాటు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని కమిటీ సభ్యులు తెలిపారు. గోవాడ, అంభేరుపురం గ్రామ ప్రజలు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు, రైతుల సహాయ సహకారాలతో ఉత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## అబ్దుల్ కలాం విద్యా పురస్కారాన్ని అందుకొన్న విద్యార్థులు



దేవరాపల్లి : మండలంలోని తెనుగుపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన దాసరి దుర్గాదేవి,విసారపు గోవిందమ్మ, అలాగే దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కోరతం వినయ్ అనే విద్యార్థి డాక్టర్ అబ్దుల్ కలాం విద్య పురస్కారాన్ని2019 విద్య ఏడాది గాను జిల్లా విద్యాశాఖ అధికారి బి. లింగేశ్వర రెడ్డి చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నారు. 10వ తరగతి లో ఇంత అద్భుత ప్రతిభ సాధించి ఈ పురస్కారానికి సాధించినందుకు ఆ విద్యార్థినీ విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానో పాధ్యాయులు బి. చంద్రశేఖర్,ఎల్. ఎస్. ఎన్. పాత్రుడు, దేవరాపల్లి సహాయక ఉపాధ్యాయుడు ఎం.పాండురంగారావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయుల బృందం, తల్లిదండ్రులు వారిని అభినందించారు.

## నేడు దిబ్బిడిలో వైకాపా సమావేశం

చీడికాడ : మండలంలోని దిబ్బిడిలో ఈనెల 12వతేదీన (నేడు) మండల వైకాపా కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండలశాఖ అధ్యక్షుడు కె.అచ్చింనాయుడు అన్నారు. ఈ సమావేశానికి ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విశాఖ డెయిరీ ట్రస్ట్ ఛైర్మన్ అడారి ఆనంద్‌కుమార్ హాజరవుతారని ఆయన అన్నారు.

## జోన్ 1 స్పందనకు 29 వినతులు



మధురవాడ : మహా విశాఖ జోన్ వన్ జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం ఇరవై తొమ్మిది వినతులు వచ్చాయి,

4 వ వార్డ్లో నున్న తులసి నగర్ పార్కులో విద్యుత్ దీపాలు ఏర్పాటు చెయ్యాలని తులసినగర్ వాకర్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ సభ్యులు జోనల్ కమీషనర్ కు వినతి పత్రం అందించారు. అలాగే 4, 5 వార్డుల్లో స్మశానాలకు ప్రహరీ నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించాలని మధురవాడకు చెందిన పాస్టర్లు వినతి పత్రం అందించారు. త్రాగు నీరు ఏర్పాటు చెయ్యాలని గత 3 ఏళ్ళగ వినతి పత్రాలు ఇస్తున్న ఇప్పటికి చెర్యలు చేపట్టలేదని సేవ నగర్ కాలనీ వాసులు జోనల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగ జోనల్ కమిషనర్ సమస్యలపై మాట్లాడుతూ సంబంధిత విభాగాలకు పంపించి చర్యలు తీసుకుంటామని తెలిపారు, కార్యక్రమంలో ఈఈ నరసింహ రావు, రెవిన్యూ అధికారి అప్పలనాయుడు,ఇతర విభాగాల ఎఇ లు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు




విశాఖపట్నం : సమతా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వ ర్యంలో జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. భారతదేశంలో ప్రతి సంవత్సరం ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి అయిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పుట్టిన రోజు అయిన నవంబర్ 11 న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన అసలు పేరు మోహి ఉద్దీన్ అహ్మద్. అబ్దుల్ కలాం అనేది బిరుదు. అజాద్ కలంపేరు. ఈయన 1888 నవంబరు 11న మక్కా లో జన్మించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. విజయ రవీంద్ర మాట్లాడుతూ ఆజాద్ భారత స్వతంత్ర సమర ఉద్యమంలో ముఖ్య నాయకులు అని, ప్రఖ్యాత పండితులని, మరియు అరబిక్ ఇంగ్లీష్ ఉర్దూ హిందీ పర్షియన్ భాషలో ప్రావీణ్యుడు అని, వాదనలో రారాజు అని, వాదనా పటిమ లో మేటి అని పేర్కొన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్. జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశానికి మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రి అయిన అబ్దుల్ కలాం ఆజాద్ జన్మదినం రోజున జాతీయ విద్యాదినంగా జరుపుకోవడం మరియు పలు సేవా కార్యక్రమాలు, ర్యాలీలు, అవగాహన సదస్సులు, నిర్వహించడం ద్వారా ఆయనను మనం గౌరవించుకునేటట్లు అవుతుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో లో ఎన్. ఎస్.ఎస్.పి.ఓలు జి.వెంకటేశ్వరరావు డాక్టర్.బి.రాజేష్ కుమార్, అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కోసం పూర్తిగా అంకితం చేయబడిన పార్టనర్ ప్రయారిటీ డెస్క్‌ను ప్రారంభించిన ఆదిత్య బిర్లా సన్లైఫ్ మ్యూచువల్ ఫండ్

విశాఖసిటీ : రాష్ట్రంలో మ్యూచువల్ ఫండ్స్ కోసం స్థిరంగా పెరుగుతున్న ఆసక్తి కారణంగా, ఈ ప్రాంతంలోని పంపిణీ భాగస్వాములకు తోడ్పాటు నందించడంతో పాటూ రాష్ట్ర వ్యాప్తంగా తమ భాగస్వాముల కోసం విశాఖలో పార్టనర్ ప్రయారిటీ డెస్క్ ను ఏర్పాటు చేస్తున్నట్టు లిఆదిత్య బిర్లా సన్లైఫ్ మ్యూచువల్ ఫండ్ హెడ్ బాలసుబ్రమణియన్‌లి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోసం మాత్రమే ఈ పీడీపీ పనిచేస్తుందన్నారు. పంపిణీ మార్గాల యొక్క సేవల అవసరాలకు ఏకీకృత పరిష్కారం ఇవ్వడం, పంపిణీ భాగస్వాముల నుంచి వచ్చే సేవల అభ్యర్థనకు వేగంగా, ఖచ్చితమైన పరిష్కారానికి ఇది తోడ్పడుతుందన్నారు. మదుపరులకు ప్రాధాన్యతా పెట్టుబడి ఉపకరణంగా మ్యూచువల్ ఫండ్స్ నిలుస్తున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. పరిశ్రమ వ ృద్ధితో పాటుగా పెరుగుతున్న మదుపరుల కారణంగా లావాదేవీల సంఖ్య కూడా పెరుగుతుందన్నారు. దేశంలో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలో ఏపీ 11వ స్థానంలో ఉందన్నారు. ఈ పీడీపీలో శిక్షణ పొందిన నిపుణులు సేవలు అందిస్తారని తెలిపారు.

# మంత్రి మల్లాడికి ఉపముఖ్యమంత్రి పరామర్శ



యానాం : పితృ వియోగం పొందిన పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావుకు జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు పరామర్శించారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి మోపివదిలారు. బ్రాహ్మణుల దేవి వెంకటరమణ, రఘూరాము మంత్రి మల్లాడి ఇంటికి చేరుకుని మల్లాడి సూర్యనారాయణ చిత్రపటానికి పూలమా చారు. అనంతరం సమీలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావుకి తమసంతాపం తెలిపారు. అదేవిదంగా యానాం, పాలను వెలిగించి పూజ జిల్లాకు చెందిన పలువురు ప్రముఖులు పరామర్శించారు.

# జోన్-4 స్పందనకు 10 వినతులు



విశాఖపట్నం : జోన్-4 కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు వినతి పత్రాలు సమర్పించారు. ఉన్న వార్డులలో పలు సమస్యలపై జోనల్ కమిషనర్ పి.సింహా చలంనకు వినతిపత్రం అందించారు.

వార్డుల్లో పలు సమస్యలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# ఐఎంఏ అధ్యక్షురాలిగా డాక్టర్ రమణి

విశాఖపట్నం, : వైద్యరంగంలో ప్రతి ష్టాత్మకమైన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌కు విశాఖశాఖకు నగరానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యురాలు డాక్టర్. పి.ఏ. రమణి అధ్యక్షురాలిగా నియమించబడ్డారు. ప్రముఖ హోటల్‌లో నిర్వహించిన కార్య క్రమంలో ఐఎంఏ ప్రతినిధులు నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సంస్థకు కార్యదర్శిగా డాక్టర్. కే. ఫణీంద్ర, ఉపాధ్యక్షుడిగా డాక్టర్. సుబ్రహ్మణ్యే శ్వరరావులు ఎన్నిక కాబడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఎంఏ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్. గంగాధర్ రావు, రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్. శ్రీహరి రావు, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్. ఫణిధర్, రాష్ట్ర నలుమూలల నుంచి ప్రముఖ వైద్యులు తది తరులు పాల్గొని నూతన కమిటీ సభ్యులను అభినందించారు. నూతన అధ్యక్షురాలు రమణి మాట్లాడుతూ తనను అధ్యక్షురాలిగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

రెండేళ్ల పాటు ఉన్న ఈ పదవిలో శక్తివంచన లేకుండా కృషి చేసి వైద్యరంగంలో నూతన ఒరవడిని సృష్టించేందుకు కృషి చేస్తానన్నారు.

ఈనెల 14న హోటల్ మంత్రి స్లో అభినందన సభను నిర్వహిస్తున్నా మన్నారు. ఆ కార్యక్రమాన్ని కూడా అందరూ విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.

## నేడు మన్యం బంద్‌కు
# సీపీఎం పార్టీ సంపూర్ణ మద్దతు

విశాఖపట్నం : గిరిజనుల సమస్యలపై నవంబర్ 8వ తేదీన ఎ.పి మన్యం బంద్‌కు సిపిఎం విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయి. గిరిజనులను అడవి నుండి గెంటేయాలని తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. పర్యావరణ ముప్పుకు, పోడు వ్యవసాయం చేసే గిరిజనులే కారణమంటూ రిటైర్డ్ ఫారెస్టు అధికార్లతో సుప్రీం కోర్టులో కేసు వేయించారు. వారి వెనుక ఆర్ఎస్ఎస్, బిజెపి బహుళజాతి సంస్థలు వెన్నుదన్నుగా వున్నాయి. చివరికి గిరిజనుల పక్షాన నిలవాల్సిన బాధ్యత వున్న మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు లాయర్‌ను గానీ, అధికార్ని గానీ పంపలేదు. ఫలితంగా సుప్రీం కోర్టు పట్టాలు లేని గిరిజనులను అడవి నుండి గెంటివేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడుకు పట్టాలేదు. రైతు భరోసా ఇవ్వలేదు తక్షణమే పోడు భూములకు పట్టాలు ఇచ్చి రైతు భరోసా ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది. మరోవైపు కేంద్ర బిజెపి ప్రభుత్వం అడవిలోకి కార్పొరేట్ (దేశ, విదేశీ) చొరబాటుకు సవరణ చేసింది. వాణిజ్య ఫారెస్టుగా విభజన చేసి ఫారెస్టును దేశ విదేశీ కార్పొరేట్లకు ఇచ్చేందుకు నేరుగా అవకాశం కల్పిస్తున్నది. అంబానీ, అదానీ, పోస్కో వంటి బడా కార్పొరేట్ సంస్థలు మోడీపై ఒత్తిడి చేసి 1927 అటవీ చట్టానికి సవరణ చేయిస్తున్నారు. దీనిని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యతిరేకించడం లేదు.బిజెపి ప్రభుత్వం గిరిజనులకు తీరని ద్రోహం చేసింది. రాష్ట్ర విభజన చట్టంలో గిరిజన యూనివర్శిటీ, ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా ఇస్తానని స్వయంగా ప్రధానమంత్రే రాజ్యసభలో ప్రకటన చేశారు. 6 సంవత్సరాలు కావస్తున్నా గిరిజన యూనివర్శిటీకి అతీ గతీ లేదు. బిజెపి, టిడిపి, వైసిపి నాటకాలతో ఏళ్ళ గడిచిపోతున్నాయి. గిరిజన యూనివర్శిటీ క్లాసులు ప్రారభించినా నేటికి పునాది వేయకపోవడం దారుణం. ఆదివాసీల చదువుకు ఆంటకం కలిగే జాతీయ విద్యా విధానం తీసుకొచ్చి విద్యాహక్కుచట్టం, భాషా వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. నాన్‌షెడ్యూల్డ్ ఏరియా గిరిజన గ్రామాలలో గిరిజనులు కనీస సౌకర్యాలు నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

నాన్‌షెడ్యూల్డ్ గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్డ్ ఏరియాలో చేర్చాలి. ఈ బందలో పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ జయప్రదానికి కృషి చేయాలి. గిరిజన ప్రజలు, వ్యాపారస్తులు, మోటార్, విద్యార్థి, ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాలు బంద్ విజయవంతానికి సహకరించాలని కోరుతున్నాం.

# చోడవరం భవిత కేంద్రానికి 20వేలు ఆర్థిక సహాయం



భవితా కేంద్రంకు ఆర్థిక సహాకారం అందిస్తున్న స్వామి నాయుడు

చోడవరం : చోడవరం పట్టణంలోని భవిత కేంద్రం లోని దివ్యాంగులకు అవసరమైన ఉప కరణాలు సమకూర్చేందుకు కీర్తి శేషులు ముత్సకర్ల సింహాచలం నాయుడు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు స్వామి నాయుడు(తాతీలు) 20 వేల రూపాయలను భవితా కేంద్రం రీసోర్సు ఉపాధ్యాయులు భీశెట్టి అప్పలరాజుకు అందచేశారు. వీటిని చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రామ్ నరేష్ బిర్లంగి చేతుల మీదుగా అందచేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక అంశాలను బాధ్యతగా తీసుకోవాలని రామ్ నరేష్ పిలుపు నిచ్చారు. అనంతరం ఆర్థిక సహకారం అందచేసిన స్వామి నాయుడును పలువురు అభినందించారు. తన తండ్రి పేరుమీద ప్రతి ఏడాది ఏదో ఒక సహాయం చేయడం అల వరచుకున్నానన్నారు. ఈ కారక్రమంలో చోడవరం సి.ఐ కె.ఈశ్వరరావు, ఆర్క్ స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపకులు ప్రసాద్, రిటైర్డ్ అధ్యాపకులు ఎన్.దేముడు, టి.వి.రమణ, రీసోర్సు ఉపాధ్యాయురాలు సరస్వతీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ విద్యాదినోత్సవ వేడుకలు



భీమునిపట్నం : జాతీయ విద్యా దినోత్సవ వేడుకలను ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి ఆధ్యక్షులు కె.ఎస్.ఆర్.కృష్ణారావు ఆధ్వ ర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా. ఆదర్శ్ హిందీ ప్రేమిమండలి గౌరవ అధ్యక్షులు మరియు భీమిలి టిడిపి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు మరియు మాన్సస్ ఇంజినీరింగ్ కాలేజ్ ప్రొఫెసర్ జి.వి.ఎల్.ఎన్. రాజు తది తరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ విద్యతోనే మనుగడ సాధ్యమని, ఒక వ్యక్తి గాని. దేశం గాని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విద్య ప్రధానం అని భావించి, భారత దేశం అంతటా విద్యా భివృద్ధికి విశేష కృషి చేసిన వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని అన్నారు. విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, భారత స్వాతం త్ర్య ఉద్యమంలో చురుకైన పాత్ర వహించి భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయారని, విద్యాభివృద్ధికి చేసిన కృషి ఫలితంగా స్వాతంత్ర్యా నంతరం ఏర్పాటు చేసిన తొలి కేంద్ర కేబినెట్ లో తొలిసారిగా విద్యాశాఖ మంత్రిగా అవకాశం లభించిందని, ఇచ్చిన శాఖకు న్యాయం చేయడమే కాకుండా ఇతర దేశాల్లో అమల వుతున్న విద్యా విధానాన్ని గుర్తించి మంచి సుగుణాలు గల విద్యను భారత దేశంలో పరిచయం చేయడం, తద్వారా భారతదేశం విద్యా పరంగా ఎంతో విశిష్టతను సాదించుటకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషికి ఫలితంగా ఆయన జయం తిని జాతీయ విద్యాదినోత్సవం గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గంటా నూకరాజు తెలియజేశారు. ప్రతీ ఒక్క విద్యార్థి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని గంటా నూకరాజు చెప్పారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యా యులతో పాటు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డోలమడ పాఠశాలకు వందేళ్లు

## బ్రిటిష్ కాలం నాటి బడి గ్రామస్తులు సహకారంతో ఏర్పడిన పాఠశాల



**ఆ..విద్యానిలయం.. ఎంతోమంది అక్షర పాఠాలు నేర్చుకునేందుకు వేదికయ్యింది.. మరెంతో మంది విజ్ఞాన వంతులుగా ఎదిగేందుకు కారణమయ్యింది.. ఇప్పటికీ మరెంతో మంది విద్యాబుద్ధులు నేర్చుకునేందుకు దోహద పడుతోంది.**

విశాఖసిటీ : శ్రీకాకుళం జిల్లాలో ఓ మూరుమూ గ్రామంలో సరిగ్గా వంద సంవత్సరా క్రితమే నెలకొల్పిన ఆ పాఠశాల నేటికి ఎంతోమందిని విద్యావంతులుగా తీర్దిదిద్దుతూ ముందుకు సాగుతోంది. బ్రిటిష్ వారి హయాంలో 1919లో సరిగ్గా వంద సంవత్సరాల క్రితం ఏర్పాటుకాబడిన ఈ ప్రాథమిక పాఠశాల శత వసంతాలు వేడుకను ఘనంగా చేసుకునేందుకు ముస్తాబవుతోంది. వివరాల్లోకి వెళ్తే..శ్రీకాకుళం జిల్లా పాలకొండ మండలం డోలమడ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాలకు బ్రిటీష్ వారి కాంలో 1919వ సంవత్సరం డిసెంబరు 8న గుర్తింపు వచ్చింది. ఈ యేడాది డిసెంబరు 8వ తేదీతో పాఠశాల ప్రారంభించబడి వంద సంవత్సరాలు గడుస్తున్నాయి. వంద సంవత్సరాల క్రితమే పాఠశాల ఏర్పాటుకాబడినది.. అనేందుకు రికార్డుతో సహా అన్ని ఆధారాలు ఉన్నాయి. నాటి నుంచి నేటి వరకు ఎంతో మంది ఉన్నతికి కారణమై..విశిష్ట చరిత్ర కలిగిన డోలమడ ప్రాథమిక పాఠశాల శత వసంతాలు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులతో సహా..ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యులు కంకణం కట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పాఠశాల శత వసంత వేడుకలు నిర్వహణకు సంబంధించి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తమ గ్రామానికి చెందిన వారినే కాకుండా చుట్టుప్రక్కల ఎంతోమందిని విద్యా వంతులుగా తీర్చిదిద్దిన డోలమడ పాఠశాల శత వసంత వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తీర్మా నించారు. డిసెంబరు 8వ తేదీ ఆదివారం పాఠశాల శత వసంతల వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ముహూర్తం ఖరారు చేశారు. దీనికి గ్రామస్తులు కూడా సమ్మతి తెలపడంతో పాటు, సహాయ, సహకారాలు అందించేందుకు ముందుకు వచ్చారు. వేడుకల్లో భాగంగా ఈ స్కూల్‌తో సంబంధం ఉన్న, ఊరితో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ పిలవాలని, ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాని తీర్మానించారు.



అదేవిధంగా అప్పటి నుండి ఇప్పటి వరకు స్కూల్ లో పనిచేసిన ఉపాధ్యాయులండ లందరినీ పిలిచి సత్కరించాలని నిర్ణయించారు. స్కూల్‌లో విద్యాభ్యాసం చేసిన పూర్వ విద్యార్థులందరినీ ఆహ్వానించడం, మండంలో గల ప్రతి పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులను ఆహ్వానించాలని తీర్మా నించారు. అంతేగాకుండా గ్రామ ప్రజలు వచ్చిన వారందరికీ భోజన సదుపాయం కల్పించేసెందు సేందుకు నిర్ణయించారు. పాఠశాల శత వసంతాళ వేడుకల్లో పూర్వ విద్యార్థులంతా భాగస్వామ్యులు కావడం అదృష్టంగా భావించి అంతా హాజరుకావాలని పాఠశాల ప్రస్తుత ఉపాధ్యాయులు వాసు మాస్టర్ కోరారు. కాగా శత వసంత వేడుకులు ఘనంగా నిర్వహించేందుకు, పూర్వ విద్యార్థులు అందరికీ సమచారం ఇచ్చేందుకు ఉపాధ్యా యులు వాసు ముందుండి సాగుతున్నారు.

# మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గాన్ని వైసిపి కంచుకోటగా చేస్తా

## నర్సీపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు



నర్సీపట్నం : మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గాన్ని వైసిపి కంచుకోటగా చేస్తానని నర్సీపట్నం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు(జమీలు) అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో మాజీ మంత్రి అయ్యన్న సోదరుడు సన్యాసిపాత్రుడు, ఆయన సతీమణి అనిత, ఇద్దరు కుమారులతో సహా అనుచరులతో వైసిపిలో చేరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసిపి నర్సీపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ అధ్యక్షతన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ కుటుంబ పరంగా, రాజకీయ పరంగా ఒంటరిగా ఉన్న తనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా నిలిచిందన్నారు. గణేష్ నాయకత్వంలో నియోజక వర్గంలో పార్టీ నాయకులతో కలిసి పని చేస్తానని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్ మాట్లాడుతూ సన్యాసిపాత్రుడు పార్టీలో చేరడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు.

# స్పందనలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు



కాకినాడ : సోమవారంనాడు కాకినాడ కలెక్టరేట్ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ, రామచంద్రపురం శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ స్పందన వేదికలో మంత్రులు సుభాష్ చంద్రబోస్ మరియు కన్నబాబు ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. అదే విధంగా కలక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యలపై కలక్టరేట్ నుండి ఇచ్చే ఆదేశాలను, ప్రజా సమస్యల పరిష్కార విధానాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ స్పందనలో ప్రజా సమస్యల పరిష్కార విధానాన్నివివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందుతున్నారని అన్నారు. కలక్టరేట్ కు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు నిర్ణత కాలంలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి ఇళ్ళ స్థలాలు, గృహాల మంజూరు, రేషన్ మరియు పింఛన్ కోసం దరఖాస్తులు వస్తున్నాయని, అదే విధంగా పలు కుటుంబ సమస్యలు కూడా ప్రజలు అర్జీలను సమర్పిస్తున్నారని అన్నారు. కుటుంబ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలింగ్ , అవసరమైన న్యాయ సహాయం కూడాఅందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ స్పందన లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రజల నుండి వైఎస్ఆర్ రైతు భరోసా సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలానికి చెందిన రైతులు తమ భూములను వెబ్ ల్యాండ్ లో ల్యాండ్ పూలింగ్ కోసం కేటాయించినట్లు చూపెడుతుందని, ఈ విధంగా 1200 ఎకరాలకు చెందిన రైతులు రైతు భరోసా అందుకుంటున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వ్యవసాయ శాఖ జేడిని ఆదేశించారు.

# ఈవో క్వార్టర్ నిర్మాణానికి శంకుస్థాపన



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కార్యనిర్వహణాధికారి క్వార్టర్స్ నిర్మాణానికి ఆదివారం భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఇప్పటి వరకు అన్నవరం దేవస్థానానికి ఏ ఈవో వచ్చిన ఉండటానికి క్వార్టర్ లేకపోవడంతో వారు అద్దె ఇంటిలో ఉంటున్నారు. అందువలన ఈవో నివాసానికి క్వార్టర్ నిర్మించాలని నిర్ణయించారు. దీని వ్యయము సుమారు

83 లక్షలతో నిర్మించేందుకు టెండర్లను పిలిచారు.ఆదివారం భూమి పూజ కార్యక్రమానికి ఈవో త్రినాధరావు దంపతులతో పండితులు శాస్త్రోక్తంగా పూజలు చేయించారు.ఈ కార్యక్రమంలో ఈఈ నూకరత్నం,డిఈ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 12న నగరంలో జ్ఞాన దీపోత్సవ సభ




విశాఖపట్నం : పవిత్ర కార్తీకమాసంలో విశాఖలో మరో ఆధ్యాత్మిక కార్యక్రమానికి వేదిక కానుంది. ఈ నెల 12వ తేదీన నగరంలోని ఎంవీపీ కాలనీ టీటీడీ కళ్యాణ మండలంలో జ్ఞాన దీపోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు సమన్వయకర్త పి.శ్రీనివాస బంగారయ్య శర్మ తెలిపారు. సోమవారం ఉదయం నగరంలోని మేఘాలయ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. విశాఖ నగరంలో పూజ్యపాద జగద్గురు శంకరాచార్య గోవర్ధన మఠం, పూరి పీఠాదీశ్వరులు శ్రీ నిశ్చలానంద సరస్వతీ మహరాజ్ రెండు రోజుల పర్యటనకు విశాఖకు రానున్నట్లు ఆయన వెల్లడించారు.

మంగళవారం తెల్లవారుజామున పూజ్య స్వామీజీ విశాఖ నగరానికి చేరుకుంటారన్నారు. ఉదయం 10 గంటలకు దాకమర్రిలోని రఘు విద్యాంస్థలో విద్యార్థులతో ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో స్వామీజీ పాల్గొంటారన్నారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి ఎంవీపీ కాలనీ టీటీడీ కళ్యాణ మండలంలో నిర్వహించే జ్ఞాన దీపోత్సవ సభలో ఆయన పాల్గొనడం జరుగుతోందన్నారు. రఘు విద్యా సంస్థల చైర్మన్ కలిదిండి రఘు మాట్లాడుతూ స్వామివారి పాదస్పర్శతో భక్తులను పావనం చేయడానికి విచ్చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా కార్తీక దీపాలంకరణ, గురు ఆశీర్వచనం నిర్వహిస్తామన్నారు. ఆయన తన రెండో రోజు పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం సంగోష్టి కార్యక్రమం జరుగుతుంది. ఆధ్యాత్మిక వేత్తలను,నగర ప్రముఖులను ఉద్దేశించి స్వామీజీ అనుగ్రహ భాషణ జరుపుతారన్నారు. అనంతరం సాయంత్రం విశాఖ నుంచి బయలుదేరి రాజమండ్రి పర్యటనకు వెళతారన్నారు. జాతీయ సమన్వయకులు పి.సి జా మాట్లాడుతూ ధర్మము, దేశము, ఆధ్యాత్మికత, వేద పరిరక్షణ ప్రధానంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. పూజ్య స్వామీజీ దేశవ్యాప్తంగా విజయయాత్రను చేస్తున్నారని ఈ నెల 23వ తేదీ వరకు తెలుగు రాష్ట్రాలలో పర్యటన కొనసాగుతుందన్నారు. స్వామీజీ గణితశాస్త్ర నిపుణులని, విభిన్న శాస్త్రాలకు సంబంధించిన అపార జ్ఞానం ఆయన సొంతమన్నారు. శృంగేరీ శంకరాచార్య మఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి మాట్లాడుతూ మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో అందునా పౌర్ణమి పర్వదినాన పూజ్యపాద శ్రీ జగద్గురు శంకరాచార్య శ్రీ నిశ్చలానంద సరస్వతీ మహరాజ్ విశాఖకు రావడం విశాఖ ప్రజల పూర్వజన్మ సుకృతమన్నారు. ఇటువంటి మహత్తర కార్యక్రమంలో భాగం కావాలని విశాఖ ప్రజలను కోరారు.ఇటీవల కాలంలో విశాఖలో జగద్గురువులు శ్రీ విధుశేఖ భారతి స్వామి విశాఖ పర్యటించడం, తన విజయ యాత్రలో భాగంగా విశాఖలో అనుగ్రహభాషనం చేయడం జరిగిదని గుర్తుచేశారు. విశాఖ ప్రజలు ఎంతో సుకృతం చేసుకున్నారని, ఇటువంటి మహనీయుల సందర్శన భాగ్యం వారికి తరచూ కలుగుతోందన్నారు. కార్యక్రమంలో ,తురగ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

### అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీలు పట్టివేత

దేవరాపల్లి : మండలంలోని శారదానది లో ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న రెండు లారీలను సోమవారం తెల్లవారుజామున పట్టుకున్నట్లు ఎస్ఐ పి. నరసింహమూర్తి తన సిబ్బందితో దాడి చేసి కొట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే వెకల్ చెకింగ్ నిర్వహిస్తుండగా నాలుగు రోడ్ల కూడలిలో దేవరాపల్లి గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నుంచి సుమారు 34 మద్యం క్వాటర్ బాటిల్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

### అభిజీత్ లో మృతి చెందిన కార్మికుని కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము**

అచ్యుతాపురం : స్థానిక సెజ్ లో గల అభిజీత్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడు తమరాన అప్పారావు కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రొంగలి రాము డిమాండ్ చేశారు .సోమవారం ఆయన సిఐటియు నాయకులతో కలిసి అభిజీత్ గేట్ ముందు విలేకర్లతో మాట్లాడుతూ జరిగిన ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని , తరుచు జరగుతున్న పరిశ్రమల యజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు .ఈ



కార్యక్రమంలో కర్రి అప్పారావు , సిఐటియు మండల కార్యదర్శి కూండ్రపు సోమునాయుడు పాల్గొన్నారు .

# "భిన్నత్వంలో ఏకత్వం" భారదేశం ప్రత్యేకత



సింధియా/ములగాడ: విభిన్న కులాలకు, మతాలకు, వర్గాలకు, వర్ణాలకు, ప్రాంతాలకు భాషలకు చెందిన ప్రజలందరి మద్య వ్యక్తమయ్యే ఐక్యతా భావమే జాతీయ భావమని ఇది భారతీయుల ప్రత్యేకమని సెయింట్

ఆన్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ ప్రేమ అన్నారు. ఈ నెల 4వ తేదీనుంచి 8వ తేదీవరకు వేపగుంటలో జిల్లా యువజనల సర్వీస్ ఆధ్వర్యంలో 300 మంది యువతతో నిర్వహించిన జాతీయ సమైక్యత శిభిరంలో పాల్గొని వచ్చిన సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథక కార్యకర్తల అభినందన సభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ జాతీయ సమైక్యతను పెంచడంలో యువత కీలక పాత్ర వహించాలని కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.యస్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ దేశంలో కులతత్వం, మతతత్వం, భాషాతత్వం, ఆర్థిక అసమానతలు, సంకుచిత రాజకీయ ప్రయోజనాలు దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నాయని వీటిని యువత అధిగమించాలని కోరారు. దేశాభివృద్దికి, శాంతియుత వాతావరణానికి ఐక్యత, సమగ్రత, అవసరం అని అన్నారు. అనంతరం జాతీయ సమైక్యతా శిభిరంలో పాల్గొన్న కరీమున్నీసా, ఆషా,ఎస్తేర్, రిచా అలేఖ్య, సౌజన్య, శ్రీకావ్యలను ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం యునిట్-2ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి, జాతీయ సేవా పథక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### పూడిమడకలో హుదూద్ ఇళ్లలు కేటాయింపులో దివ్యాంగులకు న్యాయం చేయాలి



అచ్యుతాపురం : పూడిమడకలో నిర్మించిన హుదూద్ ఇళ్లలు కేటాయింపులో దివ్యాంగులకు న్యాయం చేయాలని స్వామివివేకాంద వికలాంగుల అసోసియేషన్ సంఘ అధ్యక్షులు మేరుగు నూకరాజు అన్నారు .సోమవారం ఆయన సంఘ సభ్యులు తో కలిసి కలక్టరు కార్యలయంలో స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు . అధికారులు పంపించిన జాబితాలో దివ్యాంగుల పేర్లు లేవని దీనిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పెర్కొన్నారు .



**మాజీ ఎమ్మెల్యే తైనాల విజయకుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న *27వ వార్డు అధ్యక్షుడు బాపు ఆనంద్ రాంబాబు, సతీష్***

# ప్రతిభకు పేదరికం అడ్డుకారాదు

**కలాం విద్యా పురస్కారాల ప్రదానం**

**కీర్తి ప్రతిష్టలు నిలిపేలా ఉన్నత శ్రేణులు సాధించండి**

**పోటీ ప్రపంచంలో ఉన్నత శిఖరాలందుకోవాలి .. రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని**




శ్రీకాకుళం: ప్రతిభకు పేదరికం అడ్డుకారాదని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. స్థానిక ఆనందమయి కన్వెన్షన్ హాల్ లో జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సంగీత ఉపాధ్యాయులు ప్రశాంతి ప్రార్ధనా గీతాన్ని ఆలపించారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా డా.ఎ.పి.జె.అబ్దుల్ కలాం విద్యా పురస్కార అవార్డులను (ప్రతిభా పురష్కారాలు) 10వ తరగతి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ లలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రదానం చేసారు. జిల్లాలో 10వ తరగతి ఉత్తీర్ణులైన 224 మంది విద్యార్థులు, 46 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు, 32 మంది పాలిటెక్నిక్ విద్యార్థులు, 23 మంది డిగ్రీ విద్యార్థులు, 16 మంది పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులకు పురష్కారాలను ప్రధానం చేసారు. శాసన సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిభకు పేదరికం అడ్డుకారాదని రాష్ట్ర ముఖ్య మంత్రి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని ఆయన చెప్పారు. పేదరికం దేనికీ అడ్డంకి కారాదని ముఖ్యమంత్రి ఆలోచన అందులో భాగంగా అమ్మ ఒడి, రైతుభరోసా, ఆరోగ్య శ్రీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తూ ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం వెనుకబడరాదని ప్రోత్సాహకాలు అందిస్తున్నారని చెప్పారు. ఆశలకు అనుగుణంగా ఆశయాలను సాధించాలని కోరారు. ఉన్నత శ్రేణులు సాధించి ప్రపంచంలో దేశ కీర్తి ప్రతిష్టలు పెంచాలని అన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన విద్యార్థులు కలెక్టర్, డాక్టర్ వంటి వ ృత్తుల్లో చేరుతామని అభిప్రాయం వ్యక్తం చేశారని ఏ ఒక్కరూ మంచి రాజకీయ నాయకుడు అవుతానని చెప్పలేదని పేర్కొంటూ రాజకీయ వ్యవస్థ సరైన సందేశం ఇవ్వలేదేమో అన్నారు. రాజకీయ వ్యవస్థ సరైన మార్గం చూపించలేదని భావిస్తే అందులో మార్పు రావలసిన అవసరం ఉందని, అది విద్యార్థి నుండే ప్రారంభం కావాలని చెప్పారు. ఇందుకు ఉపాధ్యాయులు సరైన దిశానిర్దేశం చేయాలని సూచించారు. విలువలతో కూడిన విద్య అవసరమని దానిని నేర్పించాలని అన్నారు. అమ్మ ఒడి కార్యక్రమం ద్వారా రూ.15 వేలు పేద కుటుంబాల సహాయానికి అమలు చేస్తుండగా, ఫీజ్ రీయింబర్స్ మెంట్, వెయ్యి రూపాయలు ఖర్చు దాటిన వైద్య సేవలను ఆరోగ్య శ్రీ లో చేర్చారని చెప్పారు.

జిల్లా కలెక్టర్ జె నివాస్ మాట్లాడుతూ విద్యారంగంలో తక్కువ అక్షరాస్యత కలిగిన జిల్లా శ్రీకాకుళం అన్నారు. అటువంటి జిల్లా నుండి ప్రతిభావంతులైన విద్యార్థులు రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులను హీరోలుగా చూస్తారని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు చదువుపైన మాత్రమే ద ృష్టి పెట్టాలని, లక్ష్యంను సాధించాలని పిలుపునిచ్చారు. పోటీ ప్రపంచంలో ఉన్నత శ్రేణులకు వెళ్లటకు క ృషిచేయాలని పేర్కొన్నారు. ప్రతిభా పురస్కారాలు పొందిన నీలానగరం జెడ్పీ పాఠశాలలో చదివిన కె. వాణి శ్రీ అనే విద్యార్థి మాట్లాడుతూ సాధారణ కుటుంబం నుండి వచ్చానని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల క ృషితో సాధించానని చెప్పారు. కలెక్టర్ కావడం ధ్యేయమని అన్నారు. పాలిటెక్నిక్ లో చదివిన విద్యార్థి మాట్లాడుతూ కళాశాల ఆచార్యుల ప్రోత్సాహంతో సాధించానని, ఎల్ అండ్ టిలో పనిచేస్తున్నానని చెప్పారు. డిగ్రీ విద్యార్థి సి హెచ్ వెంకటేష్ మాట్లాడుతూ ఉన్నత స్థానాలకు వెళుటకు ఈ పురస్కారం ప్రోత్సాహకంగా ఉంటుందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను సాధించాలని, పేదవాడిగా పుట్టడం తప్పుకాదు. కె. శ్రీలత, ఇతర విద్యార్థులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు డా.ఎమ్.బాబురావు, జిల్లా వ ృత్తి విద్యా అధికారి హరిప్రసాద్, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి రమణ రావు, జిల్లా విద్యా శాఖ అధికారి కె. చంద్రకళ, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ జి.రాజేశ్వరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ లు డా.సూర్యారావు, క ృష్ణరావు, ఉప విద్యా శాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్మశానవాటిక కు స్థలం ఇప్పించరు...

## -స్పందన లో ముస్లిం సోదరుల విన్నపం

దేవరాపల్లి : తాతల ముత్తాతల కాలం ఏళ్ల తరబడి కాశీపురం లో నివాసముంటున్న ముస్లిం సోదరులకు కనీసం స్మశానవాటిక లేకపోవడం చాలా బాధాకరమని ఆ గ్రామ ముస్లిం సోదరులకు కుల పెద్ద షేక్ బాబ్జి మరి కొంతమంది ముస్లిం సోదరులు కలిసి సోమవారం స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ జె. రమేష్ బాబు కు ముస్లిం సోదరులకు స్మశానవాటిక కు స్థలం ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా బాబ్జీ మాట్లాడుతూ, కాశీపురం గ్రామం లో ఎ ముస్లిం కాలం చేసి తన సొంత ఇంట్లోనే పూడిసికోవలసి వస్తుందని ఎన్నిమార్లు మా గ్రామ పెద్దలకు అలాగే ఎన్నికల సమయాలలో నాయకులకు చెప్పిన ఫలితం లేకపోయిందని ఆయన అన్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి వివిధ సమస్యల నుంచి13 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో సిహెచ్. సుబ్బలక్ష్మి తెలిపారు.


23వ వర్ధంతి
భౌతికముగా
దూరమైనా సదా
నీ మధురస్మృతులనే
జ్ఞాపకము చేసుకుంటూ...
బైపా బండమ్మ
మరణం : 10-11-1996
కుటుంబ సభ్యులు


34వ వర్ధంతి
భౌతికముగా
దూరమైనా సదా
నీ మధురస్మృతులనే
జ్ఞాపకము చేసుకుంటూ...
మక్కా మోహనరావు
(బుజ్జిబాబు)
జననం : 21-7-1972 మరణం : 8-11-1985
కుటుంబ సభ్యులు


## వివిఎస్‌పిఎల్ సామర్థ్యం విస్తరణ ప్రోజెక్టు దేశానికి అంకితం

**కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్**



సింధియా/ములగాడ: హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ సంస్థ (విశాఖ రిఫైనరీ) చేపట్టిన ప్రతిష్టాత్మకమైన విశాఖ-విజయవాడ-సికింద్రాబాద్ పైప్‌లైన్ (వివిఎస్‌పిఎల్) విస్తరణ ప్రోజెక్ట్‌ను పెట్రోలియం, సహజవాయువు, ఉక్కుపరిశ్రమల శాఖా మంత్రి ధర్మేంద్రప్రధాన్ భారత దేశానికి అంకితం చేసారు. ఇటీవల హెచ్‌పిసియల్ సంస్థ 5.38 యం.యం.టి.పి.ఏ వ్యవస్థాపిత సామర్ధ్యంతో 572కిమీ పొడవు గల విశాఖ-విజయవాడ-సికింద్రబాద్ పైప్‌లైన్‌ను 8యం.యం.టి.పి.ఏ సమర్ధ్యంతో విస్తరించింది. 3ఇంటర్మీడియట్ బూస్టర్ పంప్ స్టేషన్ నిర్మాణంతో విశాఖలోని నర్సీపట్నం, ఏలూరు జిల్లాలోని జీలకర్రా గూడెం, తెలంగాణ రాష్ట్రంలోని యాదగిరి జిల్లా లోని బోగారాం సమీపంలో ఈ ప్రోజెక్ట్‌ను సకాలంలో రూ.407కోట్లతో పూర్తి చేసింది. అంతేకాకుండా ఈ తక్కువ మొత్తంలో విశాఖ రిఫైనరీ విస్తరణ ప్రోజెక్టు (8.3 యం.యం.టి.పి.ఏ నుంచి 15యం.యం.టి.పి.ఏ వరకు) కొనసాగిస్తుంది. 2019 నవంబర్ 09వతేదీన సంస్థను సందర్శించిన కేంద్రమంత్రి ధర్మేంద్రప్రధాన్ ఈ ప్రోజెక్టును జాతికి అంకితం చేసారు. విశాఖ మాస్టర్ కంట్రోల్ స్టేషన్ నుంచి 3 కంట్రోల్ స్టేషన్‌లను రిమోట్ తో పైప్‌లైన్ ఇంట్రూషన్ డిటెక్షన్ సిస్టవమ్ (పిఐడిఎస్) ద్వారా పైప్‌లైన్ భద్రత, సమగ్రతను ప్రతిక్షణం పరిరక్షించే అత్యాధునిక ఆటోమేటిడ్ నిఘా వ్యవస్థను మంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఇ.డి., ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ శ్రీ శారదాపీఠం స్వామిజీలకు
## అంగరంగ వైభవంగా పుష్పాభిషేకం



సోమవారం ఉదయం వెస్ట్ మారేడుపల్లిలోని తమ స్వగృహంలో విశాఖ శ్రీ శారదాపీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి మరియు ఉత్తరాధికారి శ్రీ శ్రీ శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివార్లకు ఘనంగా పుష్పాభిషేకం నిర్వహించిన తెలంగాణ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మరియు కుటుంబ సభ్యులు.



*కీసరగుట్ట గుడిలో శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారితో.. మా దంపతులు, బీజేపీ సాయి కృష్ణ, భారతి*

## టీటీడీ తెలంగాణ సలహామండలి వైస్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన దరువు యండీ కరణ్‌రెడ్డి

- టీటీడీ తెలంగాణ సలహామండలి వైస్ ప్రెసిడెంట్‌గా దరువు యండీ సీహెచ్ కరణ్ రెడ్డి
- హిమాయత్‌నగర్, టీటీడీ దేవాలయంలో పదవీ బాధ్యతల స్వీకారం
- తెలుగు రాష్ట్రాల నుంచి వెల్లువెత్తుతున్న అభినందనలు



హైదరాబాద్ : టీటీడీ తెలంగాణ సలహామండలి (ఎల్‌ఏసీ) వైస్ ప్రెసిడెంట్‌గా దరువు యం.డీ సీహెచ్ కరణ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నవంబర్ 11 సాయంత్రం హిమాయత్ నగర్‌లోని టీటీడీ దేవాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో కరణ్ రెడ్డి టీటీడీ తెలంగాణ సలహామండలి వైస్ ప్రెసిడెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ప్రాంత టీటీడీ ఆలయాలు, సమాచార కేంద్రాల సలహా సంఘానికి ఉపాధ్యక్షుడిగా కరణ్ రెడ్డి వ్యవహరిస్తారు.. హిందూ ధార్మిక పరిరక్షణకు చేస్తున్న కృషికిగాను కరణ్ రెడ్డికి ఈ బాధ్యతలను టీటీడీ అప్పగించింది. కాగా టీటీడీ బోర్డ్ హైదరాబాద్‌తో పాటు ఢిల్లీ, చెన్నై, బెంగళూరు, భువనేశ్వర్, ముంబై నగరాలకు సంబంధించి టీటీడీ స్థానిక సలహామండలి ఏర్పాటు చేసిన సంగతి విదితమే. టీటీడీ బోర్డ్ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు టీటీడీ పాలనా విభాగం జేఈవో బసంత్ కుమార్ హైదరాబాద్ స్థానిక సలహా మండలిని ఏర్పాటు చేస్తూ నవంబర్ 1న జీవో జారీ చేశారు. ఈ మేరకు ఇవాళ కరణ్ రెడ్డి టీటీడీ సలహా మండలి ఉపాధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ ప్రాంత టీటీడీ సలహామండలిలో వైస్ ప్రెసిడెంట్ కరణ్ రెడ్డితో సహా మొత్తం 20 మంది సభ్యులు ఉన్నారు. కరణ్ రెడ్డిలోని కార్యదక్షత, ధార్మిక సేవా గుణాన్ని గుర్తించిన టీటీడీ ఆయనకు తెలంగాణ ప్రాంత స్థానిక సలహా మండలి వైయస్ ప్రెసిడెంట్ పదవిని కట్టబెట్టింది. ఈ సందర్భంగా కరణ్ రెడ్డి మాట్లాడుతూ.. ఏడుకొండలవాడికి సేవ చేసే భాగ్యం కల్పించిన ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డికి, తెలంగాణ సీఎం కేసీఆర్‌కు, తెలంగాణ మంత్రివర్యులు కేటీఆర్‌కు, టీటీడీ బోర్డ్ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డిలకు ధన్య వాదాలు తెలిపారు. టీటీడీ బోర్డ్ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సారథ్యంలో తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని, తెలంగాణ రాష్ట్రంలో టీటీడీ దేవాలయాలు, కల్యాణమండపాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కరణ్ రెడ్డి తెలిపారు. టీటీడీ తెలంగాణ సలహామండలి వైస్ ప్రెసిడెంట్‌గా పదవీబాధ్యతలు చేపట్టిన దరువు ఎండీ కరణ్ రెడ్డికి తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.



## సీఎం జగన్ ఇంగ్లీషులో మాట్లాడితే ఆశ్చర్యపోవాల్సిందే

**- విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ - విజయవాడలో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం**

విజయవాడ : జాతీయ విద్యాదినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని పురస్కరించు కుని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిభా పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం అంజాద్ బాషా మాట్లాడుతూ.. భారత మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యాదినోత్సవం నిర్వహిస్తున్నాం. సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రోజునే అభివృద్ధి సాధ్యం. మా ప్రభుత్వం సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.మైనారిటీ విద్యార్థులకు అనేక రకాల ప్రోత్సాహకాలు ఇస్తోంది. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజీలకు రూ.ఐదు వేలకు సీఎం జగన్ పెంచారు. దేశంలోనే తొలిసారిగా హజ్ యాత్రికలకు పూర్తి సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనది. జెరూసలెం యాత్రికులకు కూడా ఆదాయాన్ని బట్టి అరవై, ముప్పై వేలు చొప్పున ప్రభుత్వం సాయం అందిస్తుంది. చర్చి ఫాదర్లకు నెలకు ఐదువేలు ఇస్తున్నాంఅన్నారు.

విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ.. విద్యాశాఖ, మైనారిటీ శాఖ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉంది. విద్యాభివృద్ధితోనే సమాన త్వం వస్తుందని అంబేద్కర్ చెప్పారు. ఆయన స్ఫూర్తితో సీఎం జగన్ అందరికీ విద్యను అందేలా కృషి చేస్తున్నారు. మైనారిటీలకు మంచి విద్య అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. వైఎస్ జగన్.. అంజాద్ బాషాకు ఉప ముఖ్యమంత్రి ఇచ్చి.. గుర్తించారు.వైఎస్ ఫీజు రీయంబర్స్మెంట్ ఇచ్చి పేదలకు ఉన్నత విద్యను దగ్గర చేశారు. సీఎం జగన్ కూడా దళితులు, మైనారిటీ లకు మెరుగైన విద్యను అందించేలా సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఇంగ్లీషు మీడియం స్కూల్స్ అందుబాటులోకి తీసుకురావడం ముఖ్యమంత్రి జగన్ చిత్తశుద్ధి నిదర్శనం.

దీనిపై కొందరు అవాకులు, చవాకులు పేలుతున్నారు. వైఎస్ జగన్ ఇంగ్లీషులో మాట్లాడితే జాతీయ ఛానల్లే ఆశ్చర్యపోతాయి. నారా వారు కూడా మాట్లాడతారు.. మనం చూశాం.. బ్రీఫ్ డ్ మీ అని. కమిషన్ల కోసం వందల, వేల కోట్ల రూపాయలు ప్రజా ధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. కార్యక్రమంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వెల్లపల్లి శ్రీనివాస్, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, సామినేని ఉదయభాను, జోగి రమేష్, ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పాల్గొన్నారు.

## పోటీతత్వమున్ననాడే విద్యార్థుల్లో రాణింపు

- అబ్దుల్ కలామ్ పేరున విద్యాపురస్కారాలు
- పర్యాటక శాఖ మంత్రి ఎం. శ్రీనివాసరావు



విశాఖపట్నం: ప్రతి ఒక్కరూ నిత్యం విద్యార్థిగానే జీవితాంతం ఏదో ఒకటి తెలుసుకొంటూ ఉండాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక ఉడా చిల్డ్రన్ థియేటర్ లో జరిగిన జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా జిల్లాలో విద్యలో అత్యంత ప్రతిభ కనపరిచిన 460 మంది విద్యార్థిని, విద్యార్థులకు -. ఎ పి జె అబ్దుల్ కలామ్ విద్యా పురష్కారాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2018-19 సంవత్సరంలో మొత్తం 6,46,000 మంది విద్యార్థిని, విద్యార్థులలో 460మంది విద్యార్థిని విద్యార్థులు ఈ పురష్కారానికి ఎంపిక కావడం ఎంతో అభినందనీయమన్నారు.

ఇదే స్ఫూర్తితో ఉన్నత విద్యలను అభ్యసించి దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులలో పోటీ తత్వం అల వాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ భారత రత్న మౌలాన అబుల్ కలామ్ ఆజాద్ పుట్టిన రోజు నాడు మరొక భారతరత్న గ్రహిత డా. ఎ పి జె అబ్దుల్ కలామ్ పేరున విద్య పురస్కారాలు రాష్ట్ర ప్రభుత్వం విద్యలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. అంతకు ముందు రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ , వి.ఎం ఆర్ డి ఎ చైర్మన్, ఎ .యు రిజిష్టర్ కార్యక్రమానికి జ్యోతి ప్రజ్వలన గావించారు.

ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ, గొల్ల బాబురావు, తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి రామలింటేశ్వర రెడ్డి, ఎ.యు రిజిష్టర్ కృష్ణకుమార్ , విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలు ఉన్నత విద్యనభ్యసించాలి

## శాసన శభాపతి తమ్మినేని సీతారాం



శ్రీకాకుళం: మైనారిటీ వర్గాల ప్రజలు వున్నత విద్యను అభ్యసించాలని రాష్ట్రశాశన సభాపతి తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బాపూజీ కళామందిరంలో నిర్వహించిన భారత రత్న మౌలానా అబుల్ కలామ్ అజాద్ 132వ జన్మదినోత్సన సందర్భంగా ఏర్పాటు చేసిన మైనారిటీ సంక్షేమ దినోత్సవానికి స్పీకర్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మౌలానా అబ్దుల్ కలాం అసలు పేరు మోహిద్దీన్ అహ్మద్ అని, మౌలానా అంటే గురువు అని, అబుల్ కలాం అనేది బిరుదు అని, అజాద్ అనేది ఆయన కలం పేరు అని వివరించారు. ఆయన స్వాతంత్ర్య సమరయోధుడని, హెూమ్ రూల్ మూమెంట్ వంటి అనేక ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. పత్రికా సంపాదకునిగా అనేక సేవలనందించారని చెప్పారు. భారత రత్న పొందిన తొలి ముస్లిమ్ అయిన అబ్దుల్ కలాంను మహాత్మా గాంధీ, ఇండియన్ ప్లాటో అని పిలిచే వారని చెప్పారు. దేశ సమగ్రత, సమైక్యతకోసం ఎంతో కృషి చేసారని, భారత దేశానికి మొదటి విద్యా మంత్రిగా ఆయన పనిచేసారని చెప్పారు. ఆయన జన్మదినోత్సవాన్ని ప్రభుత్వం మైనారిటీల సంక్షేమ దినోత్సవంగా నిర్వహిస్తున్నదన్నారు. వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మైనారిటీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. జెరూసెలాం, హజ్ యాత్రలకు రూ. 30 నుండి రూ.60 వేల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తున్నదన్నారు. విదేశీ విద్యకు రూ. 420 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. రూ.20 కోట్లతో సబ్సిడీలు , ఆర్థిక సాయాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. వృత్తి నైపుణ్యానికి సైతం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇళ్ళస్థలాలను కేటాయించడం జరుగుతుందని తెలిపారు. వై.ఎస్.ఆర్. భరోసా పథకాన్ని మైనారిటీలకు వర్తింపచేయడం జరుగుతుందన్నారు. నాలుగు శాతం రిజర్వేషన్లను కల్పించడం జరిగిందని, తమ పిల్లలను బగా చదినించుకుని అభివృద్ధి చెందాలన్నారు. ముస్లిమ్ వర్గాలకోసం కేటాయించిన ఉద్యాగాలు చాలా ఖాళీగా వుండడం చాలా బాధాకరమన్నారు. అందరం కలసి తెచ్చుకున్న స్వాతంత్ర్య ఫలాలను కలిసి అనుభవించాలన్నారు. ముఖ్యమంత్రి నిబద్ధతతో పని చేస్తున్నారని, మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి వున్నారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ జె. నివాస్ మాట్లాడుతూ, మైనారిటీలకు విద్య అవసరం అని చెప్పిన వ్యక్తి అబుల్ కలాం ఆజాద్ అని తెలిపారు. ప్రస్తుతం సచివాలయ నియామకాలలో బిసి ఇ లో కూడా ముస్లింలు లేకపోవడం బాధా కర మన్నారు. విద్య పట్ల ఇంకా శ్రద్ధ వహించాలని, పిల్లల ఇష్టం మేరకు ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం పేద స్థితి నుండి వచ్చారని, చదువు కోసం 300 కి.మీ.ప్రయాణించేవారని తెలిపారు. వున్నత చదువులకోసం, అక్క గాజులు అమ్మి చదివించారని తెలిపారు. బాగా చదువుకుని దేశానికి రాష్ట్రపతి అయ్యారని, మహెూన్నత శాస్త్రవేత్త కాగలిగారని చెప్పారు. ఈ రోజు మైనారిటీ దినోత్సవం మాత్రమే కాదు జాతీయ విద్యా దినోత్సవమని, . విద్య ప్రాధాన్యత తెలుసుకొని చిన్నారులను విద్యావంతులను చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం కల్పిస్తున్న రిజర్వేషన్లు ఇతర సౌకర్యాలు ఉపయోగించుకుని అభివృద్ధి సాధించాలన్నారు.

మహిబుల్లా ఖాన్ మాట్లాడుతూ బురిడీ కంచరాంలో 637 ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురి అయ్యాయని చెప్పారు. ఇమామ్ లకు 3 నెలలుగా పారితోషికం సిఎఫ్ఎంఎస్ సమస్య వలన అందటం లేదని దానిని అందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అమలుకావడం లేదని, వై యస్ రాజశేఖర్ రెడ్డి సమయంలో ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలుచేశారని చెప్పారు. ఉద్యోగాలు కోల్పోతున్న పరిస్థితి వుందన్నారు. శ్మశాన వాటికలు బాగుచేయించాలని, ఇమామ్ లకు జీతాలు పూర్తిగా విడుదల చేయాలని కోరారు. వారి సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తామని స్పీకర్ హామీనిచ్చారు. ఈ సందర్భంగా చంద్రయాన్-2 ప్రయోగ సమయంలో హాజరైన జిల్లాకు చెందిన కాంచన మాలకు , వ్యాస రచన, వ్యక్తృత్వపు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముస్లిం పెద్దలను సత్కరించారు. అనంతరం స్పీకర్ మరియు జిల్లా కలెక్టర్లను ముస్లిమ్ పెద్దలు సత్కరించారు. ముందుగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ముస్లిం మత పెద్దలు ప్రార్థనలు చేశారు. మైనారిటీ సంక్షేమ శాఖ తరపున విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు జీవన్ బాబు కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి అబ్దుల్ వాహబ్ జామియా మసీదు ఇమామ్ అలీ జాన్, సుకూర్ ఖాన్, ఎం.ఎ భాషా, సలీం భాయ్, హాజీ షరీఫ్ రాజా, ఎస్.కెబహద్దూర్, చోటూ భాయ్, ఇక్బాల్ ఎం.ఎ. బైగ్, ఎస్.కె.షాన్వాల్, బహద్దూర్ జానీ ఎస్ కె సుభాషిణి, అన్వరీ బేగం, ఎలీషా తదితరులు హాజరైనారు.

## స్పందనలో పాల్గొన్న మంత్రులు, ప్రజాప్రతినిధులు



కాకినాడః సోమవారం కాకినాడ కలక్టరేట్ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్, వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, కాకినాడ, రామచంద్రపురం శాసనసభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ స్పందన వేదికలో మంత్రులు సుభాష్ చంద్రబోస్ మరియు కన్నబాబు ప్రజల నుండి పలు సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. అదే విధంగా కలక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో ప్రజా సమస్యలపై కలక్టరేట్ నుండి ఇచ్చే ఆదేశాలను, ప్రజా సమస్యల పరిష్కార విధానాన్ని మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి, జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ స్పందనలో ప్రజా సమస్యల పరిష్కార విధానాన్నిమంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ స్పందన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, పలు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందుతున్నారని అన్నారు. కలక్టరేట్ కు వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు నిర్ణత కాలంలో పరిష్కరించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి ఇళ్ళ స్థలాలు, గృహాల మంజూరు, రేషన్ మరియు పింఛన్ కోసం దరఖాస్తులు వస్తున్నాయని, అదే విధంగా పలు కుటుంబ సమస్యలు కూడా ప్రజలు అర్జీలను సమర్పిస్తున్నారని అన్నారు. కుటుంబ సమస్యల పరిష్కారం కోసం కౌన్సిలింగ్ , అవసరమైన న్యాయ సహాయం కూడా అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ స్పందన లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు ప్రజల నుండి వైఎస్ఆర్ రైతు భరోసా సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలానికి చెందిన రైతులు తమ భూములను వెబ్ ల్యాండ్ లో ల్యాండ్ పూలింగ్ కోసం కేటాయించినట్లు చూపెడుతుందని, ఈ విధంగా 1200 ఎకరాలకు చెందిన రైతులు రైతు భరోసా అందుకుంటున్న రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మంత్రి వ్యవసాయ శాఖ జేడిని ఆదేశించారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com